Published from Kakinada PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో

శ్రీ కామాక్షి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

కాకినాడ KAKINADA

సంపుటి:01 | సంచిక:227 | శుక్రవారం | సెప్టెంబరు 26, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ


Vol.No.01 | Issue No.227 | Friday | 26 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## ఉత్తర్ ప్రదేశ్ ను డిఫెన్స్ హబ్ గా మారుస్తున్నాం: ప్రధాని మోదీ


**ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణ రంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ AK-203 రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని మోదీ చెప్పారు. నోయిడాలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ట్రేడ్ షో సందర్భంగా మాట్లాడిన మోదీ..**




నోయిడా: ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ AK-203 రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (UPITS-2025) సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో AK-203 రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే UPITS-2025, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు.ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయీకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ B2B, B2C కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, MSMEలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు.

మిగతా 2లో

## పరమ పవిత్రం.. అమ్మవారి కుంకుమార్చన..



**భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న భక్తజనం**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- హరిణీమ్ అంటూ అమ్మవారిని భక్తులు విశేషంగా అర్చిస్తున్నారు. దసరా నవరాత్రుల వేళ బెజవాడ దుర్గమ్మకు పద్మప్రియే, పద్మినీ పద్మ హస్తే, పద్మాలయే అంటూ పూజలు చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహం కోసం కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు చేస్తున్నారు.బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు- కుంకుమలంటే ఎంతో ప్రీతికరం...అందుకే అమ్మవారి ఆరాధనలు, కుంకుమ పూజలకు ఎంతో విశిష్టత ఉంది... ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో అనునిత్యం కుంకుమ పూజలు జరుగుతునే ఉంటాయి....దసరా ఉత్సవాల్లో మరింత విశేషంగా ఈ పూజలు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు బృందాలుగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఆలయ అర్చకస్వాములు ఉభయదాతలతో కుంకుమార్చనలు చేయించారు. భక్తులు విశేష సంఖ్యలో కుంకుమ పూజలకు తరలి రావడంతో దేవస్థాన అధికారులు పూజలకు ఏర్పాట్లు చేశారు.అమ్మవారి ప్రీత్యర్థం భక్తులు కుంకుమ పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉభయ దాతలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని అయిన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం వల్ల మహిళలు ఆజన్మాంతం సకల సౌఖ్యాలతో దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లుతారని వేద పండితులు వివరించారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలతో పాటు తమ భక్తప్రపత్తులు చాటుకున్నారు.. కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



## భక్తుల సేవలో లక్ష్మీశ

**సేవే పరమాధిగా ముందుకు సాగుతూ...**
**పెరుగుతున్న భక్తుల తాకిడి...**
**కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సహా... ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ**
**భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూస్తున్న జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర, ఈవో శీనా నాయక్..**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- నవరాత్రి ఉత్సవాలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి.రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్త్రీ శక్తి" పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు భక్తులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల



దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రులు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న

మిగతా 2లో



2

## ఒడిశాలో ఘోర రోడ్డు ప్రమాదం..ఐదుగురు మృతి




## తిరుమలలో భక్తులకు నూతన వసతి సముదాయం

**భక్తుల రద్దీ, క్యూలైన్ నిర్వహణ సహా పర్యవేక్షణకు సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్**

**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు**

2


## వైసీపీ హయాంలో శాంతి భద్రతలు లేవు



❖ గతంలో స్కూల్ పిల్లలకు గంజాయి పంపిణీ చేసే దుస్థితి ❖ సీఎం కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది ❖ ఈగల్ విభాగం ద్వారా గంజాయిని కట్టడి చేశాం ❖ రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు ❖ శాసనసభలో హోం మంత్రి అనిత

## మళ్లీ భారీ వర్షాలు

- వాయుగుండం ముప్పు కూడా




ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం రానున్న వారం రోజుల్లో కోస్తా ఆంధ్రాలో పలు చోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తుఫాన్ హెచ్చరిక కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ్ కుమార్ వెల్లడించారు. గురువారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణ ఒడిశా నుంచి ఉత్తర కోస్తా వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందన్నారు. ఇది ఉత్తర, మధ్య బంగాళాఖాత పరిసర ప్రాంతాలకు అనుకొని ఉందని తెలిపారు. రానున్న 12 గంటల్లో ఇది అల్పపీడనంగా మారే అవకాశం ఉందని చెప్పారు.ఈ అల్పపీడనం శుక్రవారానికి మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది శనివారం.. దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మధ్య తీరం దాటే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో వర్షాలు పడే అవకాశముందని తెలిపారు. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయన్నారు. ఆ క్రమంలో సముద్రంలోకి వేటకు వెళ్లొద్దంటూ మత్స్యకారులను ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.మరో వైపు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని నదులు భారీ వర్షాలు, వరద నీరు పోటెత్తడంతో పొంగి ప్రవహిస్తున్నాయి.

మిగతా 2లో



### మెగాడిఎస్సి లో ఎంపికైన అభ్యర్థులను అభినందిస్తున్న... ఎమ్మెల్యే బడేటి చంటి.

లోపలి పేజీలో

## సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, చేస్తే కఠిన చర్యలు

2

**ఎవరైనా ఆడబిడ్డల జోలికి వచ్చారో.. సీఎం వార్నింగ్**

ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు.

### గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే

# ఇది అరాచకానికి పరాకాష్ట

**వైసీపీ అరాచకాలపై సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచార యత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరా కాష్ఠ అంటూ ఫైర్ అయ్యారు.యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారు' అని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారని మండిపడ్డారు.



మిగతా 2లో

# సంపాదకీయం

## మండలిలో వైసీపీ వాకౌట్లేనా...డిబేట్లు చేయరా ?



వైసీపీకి ఇపుడు అతి పెద్ద దిక్కు ఆశాకిరణం శాసన మండలి అని వేరేగా చెప్పాల్సిన పని లేదు. ఎందుకంటే అసెంబ్లీని వారే వద్దు అనుకున్నారు. ఇక మండలిలో వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఉంది. పైగా చైర్మన్ కూడా మైక్ ఇస్తారు. దాంతో వైసీపీకి అక్కడ తమ వాదన వినిపించేందుకు చాన్స్ ఉంది. మండలిలో ప్రధాన ప్రతిపక్ష నేతగా సీనియర్ నేత ఢక్కా మెక్కీలు తిన్న బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆయనను ఎంపిక చేయడం వెనక ముఖ్య ఉద్దేశ్యం కూటమి ప్రభుత్వాన్ని ముప్ప తిప్పలు పెడతారని.బొత్స మండలిలో తన పెద్దరికాన్ని నిరూపించుకుంటున్నారు. అదే సమయంలో ఆయన పెద్ద మనిషిగా వివాదరహితుడిగా ఉండాలని చూస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. అధికారం మీ చేతిలో ఉంది ఏమైనా చేసుకోండి అంటూ సభకు ఒక నమస్కారం పెట్టేస్తూ బొత్స తనదైన శైలిలో ప్రధాన ప్రతిపక్ష రాజకీయాన్ని పండిస్తున్నారు అని అంటున్నారు. సభలో అనేక కీలక అంశాల మీద చర్చ జరగాలి. ప్రతిపక్షమే దానిని ముందుకు తీసుకుని రావాలి. అంతే కాకుండా ఒక ఇష్యూని లేవనెత్తితే దానికి లాజికల్ ఎండ్ ని కూడా చూడాల్సి ఉంది. కానీ వైసీపీ ఆ విధంగా చేస్తోందా అన్నదే చర్చగా ఉంది.ఇక ఏపీలో ఫీజు రీయింబర్స్ మెంట్ ఇష్యూ ఉంది. దాని మీద బీఏసీలో పెట్టకుండా సభలో చర్చిద్దామని వైసీపీ వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చింది అని మంత్రి లోకేష్ ఎత్తి చూపారు. బకాయిలు నాలుగు వేల కోట్లు పెట్టి పోయారు అని కూడా నిందించారు. అయితే దానికి వైసీపీ నుంచి పెద్దగా సమాధానం అయితే లేదు. నిజానికి 2019 లో వైసీపీ అధికారంలోకి వచ్చాక 2020 లో అంతకు ముందు టీడీపీ మిగిల్చిన 2400 కోట్ల రూపాయలను తీర్చింది. ఈ విషయాన్ని అదే పార్టీకి చెందిన వెంకటగిరి ఇంచార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మీడియాకు చెప్పారు. మరి ఈ విషయం మండలిలో వైసీపీ చెప్పి కూటమిని నిలదీయవచ్చు కదా అన్నది అంటున్న మాట.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇష్యూ విషయం తీసుకుంటే వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణ్ మొత్తం సబ్జెక్ట్ చెప్పి ప్లాంట్ ని కాపాడాలని కోరారు. దానికి లోకేష్ మీ హయాంలో ఏం పీకారు అని ఆవేశంగా ప్రశ్నించడంతో వైసీపీ అసలు విషయం వదిలేసి మహిళలను అలా అంటారా అంటూ ఆ ఇష్యూ మీదనే మాట్లాడడంతో సబ్జెక్ట్ వేరే రూట్ కి వెళ్ళింది అని అంటున్నారు.

ఇక వైఎస్సార్ విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు చేసినవి ఉన్నాయని వాటిని తొలగించాలని టీడీపీ కడప ఎమ్మెల్సీ డిమాండ్ చేస్తే అధికారంలో ఉన్నారు అంతా మీ ఇష్టం అని వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేస్తున్నామని చెప్పి వెళ్ళిపోయారు. ఇక మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ విధానం మీద వైసీపీ బయట గట్టిగానే విరుచుకుపడుతోంది. ఆ సబ్జెక్ట్ మీద మంత్రి సత్య కుమార్ యాదవ్ సభలో మాట్లాడుతూంటే తమ వాదనను వైసీపీ గట్టిగా డిఫెండ్ చేసుకోవాల్సి ఉండగా వాకౌట్ చేసింది. దాని మీద సత్య కుమార్ యాదవ్ డిబేట్ లో పాల్గొనకుండా వైసీపీ ఎమ్మెల్సీలు పారిపోతున్నారు అని సెటైర్లు వేశారు. ఇలా ఏ ఇష్యూ మీద అయినా గట్టిగా డిబేట్ పెట్టి అధికార పార్టీని జవాబు చెప్పించేలా ఉండాలి కానీ ఈ వాకౌట్లు ఏంటి సామీ అని అంతా అంటున్నారు.

# తిరుమలలో భక్తులకు నూతన వసతి సముదాయం

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు నూతన వసతి సముదాయం అందుబాటులోకి వచ్చింది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు భక్తుల కోసం నిర్మించిన నూతన వసతి సముదాయం వేంకటాద్రి నిలయాన్ని ప్రారంభించారు. ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ కాంప్లెక్సు-5ను రూ.102 కోట్ల వ్యయంతో టీటీడీ నిర్మించింది. ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమల వచ్చిన భక్తులకు వసతి కల్పించేందుకు నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించేలా దీన్ని సిద్ధం చేశారు. 16 డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ సెంటర్-5ను తీర్చిదిద్దారు. ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు వీలుగా కల్యాణ కట్టను కూడా ఈ పీఏసీ-5 ప్రాంగణంలో టీటీడీ ఏర్పాటు చేసింది. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఈ వసతి సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి సీఎం చంద్రబాబు భవనాన్ని పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్లోకి వెళ్లిన సీఎం, ఉపరాష్ట్రపతి బుకింగ్ జరుగుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను సీఎం చంద్రబాబు అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వేస్ట్ కలెక్షన్ యంత్రాన్ని ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి ఆసక్తిగా పరిశీలించారు. తిరుమల పోటులో ప్రసాదం తయారీ కోసం వినియోగించేందుకు ఏఐ ఆధారిత సాంకేతికతతో అందుబాటులోకి తెచ్చిన కొత్త సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. ఈ యంత్రాల సాయంతో ప్రసాదంలో నాణ్యత పెంచడంతోపాటు... తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్ధం చేసే అవకాశం కలుగుతుందని అధికారులు వివరించారు.టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు ఐసీసీ సెంటర్ శ్రీవారి దర్శనం కోసం భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వైకుంఠం క్యూకాంప్లెక్సులో నూతనంగా నిర్మించిన అధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సీఎం ప్రారంభించారు. ప్రస్తుతం గంటకు 4500 మంది భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్, మెషీన్ లెర్నింగ్ సాయంతో వేంకటేశ్వరుని దర్శనం కోసం నిరీక్షణలో ఎంత మంది భక్తులు ఉన్నారో గుర్తించి అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం... గంటకు 5500 మంది వరకూ భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భక్తులు వేచి ఉండే క్యూ కాంప్లెక్సులు, కంపార్టెమెంట్లల్లో భక్తి భావన పెంపోందించేలా ఆధ్యాత్మిక వీడియోలను, శ్రీవారి చరిత్రను ప్రదర్శించాలని ఆదేశించారు. తిరుమల కొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అలిపిరి వద్దే నిలువరించేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించిన సీసీ కెమెరాల సాయంతో అలిపిరి నుంచే రద్దీ హీట్ మ్యాపులను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. దీంతో పాటు టీటీడీ నిర్వహణలోని అన్ని దేవాలయాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల కొండను అత్యంత పరిశుభ్రంగా ఉంచడంతోపాటు.. సుందరంగా కన్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తిరుమల గిరుల్లో ఎక్కడైనా అపరిశుభ్ర వాతావరణం కన్పిస్తే వెంటనే అలెర్ట్ చేసి... ఆ చెత్తను తొలగించేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏడుకొండలపై 90 శాతానికి పైగా గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో శాంతి భద్రతలు లేవు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభలో మాట్లాడిన ఆమె, వైసీపీ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు లేనని, మద్యం ధరల భయంతో యువత గంజాయి వైపు మొగ్గుచూపిన దుస్థితిని గుర్తుచేశారు. అప్పట్లో స్కూల్ పిల్లలకే గంజాయి పంపిణీ చేసే దుస్థితి ఉండేదని, సీఎం చంద్రబాబు నాయుడు కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చింది అని అన్నారు. గంజాయి మాఫియాను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' విభాగం ద్వారా 40 వేలకు పైగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు.నేరాలపై శాతం తగ్గుదలజాతీయ స్థాయిలో వచ్చిన నివేదికల ప్రకారం రాష్ట్రంలో నేరాలు 60 శాతం మేరకు తగ్గాయని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా 'శక్తి' మొబైల్ యాప్‌ను తీసుకువచ్చాం. అలాగే న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయడం వల్ల కేసుల్లో నిందితులకు శిక్షలు పడుతున్నాయి అని చెప్పారు.ఫోరెన్సిక్ వ్యవస్థ పునరుద్ధరణవైసీపీ పాలనలో ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణాన్ని నిలిపివేశారు. మేము ప్రభుత్వంలోకి వచ్చేసరికి 25 వేల ఫోరెన్సిక్ నివేదికలు పెండింగ్‌లో ఉండగా, వాటిని 1600కు తగ్గించాం. ఇది మా కట్టుబాటును చూపిస్తుంది అని అనిత పేర్కొన్నారు.సోషల్ మీడియా ముప్పు పై ఆందోళనరాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపో తు న్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు.

# గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే

మొదటిపేజీ తరువాయి

ఇప్పు డు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానా యుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు సీఎం.గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు.

అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు బయపెట్టారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు.

# ఒడిశాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి

భువనేశ్వర్ : ఒడిశాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుందర్‌గఢ్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సును ట్రక్కు ఢ కొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కె బాలింగ్ పోలీసు స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆ మార్గంలో రోడ్డు మరమ్మతు పనులు జరుగుతుండడంతో బస్సు రాంగ్ రూట్‌లో వెళ్తుంది. ఈ సమయంలోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మళ్లీ భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఆ యా ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇక విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద సైతం కృష్ణమ్మ వరద ఉధృతి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నదీ సమీపంలోని స్నాన ఘాట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.ఇంకోవైపు తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొంది.

### ఆంధ్రప్రదేశ్‌పై ఎక్కువ ప్రభావం

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే కృష్ణా, గోదావరి నదులు పొంగి వరదలు సంభవించాయి. కొత్త అల్పపీడనం కారణంగా కోస్తా జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### తెలంగాణపై వాయుగుండ ప్రభావం

తెలంగాణలోనూ వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆదిలా బాద్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. కామారెడ్డి, మెదక్, సం గారెడ్డి, వికారాబాద్, సూర్యాపేట జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా.

# ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మారుస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

# భక్తుల సేవలో లక్ష్మీశ

మొదటిపేజీ తరువాయి

సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

# సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, చేస్తే కఠిన చర్యలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని.. కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు.వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయ న్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమా యకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు.'శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?' అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

### నేరాలు తగ్గాయి...

'మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టింగ్‌లు పెట్టి అవమానిస్తారా? ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8-10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసి మహిళల రక్షణ పట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్ల పైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్‌లోనూ ఫోటోలు పెట్టి ఎక్స్ పోజ్ చేస్తాం' అని వార్నింగ్ ఇచ్చారు.

### సింగయ్య మృతిపై..

సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు సీఎం. కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి వెళ్లిపోయారన్నారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారని.. తన భర్త జగన్ కారు కింద చనిపోలేదని, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని చెప్పించారన్నారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలు ట్రాక్టర్లతో తొక్కించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఆ విషయంలో రాజీ లేదు..

శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టంగా చెబుతున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలని.. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలని ఆకాంక్షించారు. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారని.. దీనిపై అప్పటి గవర్నర్‌కు, కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రజాభూమి



శుక్రవారం , 26 సెప్టెంబర్, 2025

## పండిట్ దీన్ దయాల్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలి

### బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు



ప్రజా భూమి, జీలుగుమిల్లి పండిత్ దీన్ దయాల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు అన్నారు. జీలుగుమిల్లి మండలంలో జరిగిన పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గంలోని 5 మండలాల బిజెపి మండల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు,స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరియు జీలుగుమిల్లి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆయుధ కర్మగారానికి ఏజెన్సీకి చెందిన పలువురు గిరిజన నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి బొరగం వెంకటలక్ష్మి , జీలుగుమిల్లి మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు, కొండపల్లి దుర్గాప్రసాద్ , చాత్రాతి లీలా ప్రసాద్, గుజ్జు ప్రసాదు,ఊక సూర్యచంద్రం, వీరంకి బాలు, ఉడా శ్రీనివాస్ రావు, ఎన్ .సోమరాజు,గడ్డం రామకృష్ణ, పులగం సుబ్బారెడ్డి, అలవాల సోమిరెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, బుగ్గల శివ, కక్కిరాల మురళి, గోపాలం, బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి సత్య వరప్రసాద్ రెడ్డి మండలానికి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ సమన్వయంతో నిర్వహించాలి

### దెందులూరు తహసిల్దార్ బి, సుమతి



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సమన్వయంతో నిర్వహించాలని తాసిల్దార్ బి సుమతి అన్నారు.స్వచ్ఛతా హి సేవ 2025 ఏక్ -దిన్ ఏక్ గంటా ఏక్ సాథ్ శ్రమదానము కార్యక్రమాన్ని గురువారం దెందులూరు తహశీల్దార్ వారి కార్యాలయంలో దెందులూరు తాసిల్దార్ బి శ్రీమతి వారి ఆధ్వర్యంలో దెందు లూరు మండలములోని వీఆర్వోలు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బందితో కలిసి తహశీల్దార్ వారి కార్యాలయాన్ని శుభ్రము చేసే కార్యక్రమము నిర్వహించారు.

## త్రిశక్తిపీఠంలో ఘనంగా దసరా మహోత్సవాలు

### శ్రీ కాత్యాయనీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు.



ప్రజాభూమి బుట్టాయగూడెం. స్థానిక త్రిశక్తిపీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరా మహోత్సవాలు నాలుగవ రోజు సందర్భంగా గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు . ఆలయ అర్చకుడు ఉడత ఉమామహేశ్వర రావు అమ్మవారికి ప్రాతః కాల నిత్యార్చన, ప్రత్యేక అలంకరణ, వేదమంత్రార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుట్టాయిగూడెంకు చెందిన కరాటం కృష్ణ స్వరూప్, కృష్ణవేణి దంపతులు శ్రీ కాత్యాయనీ దేవి అమ్మవారికి నూతన వస్త్ర బహుకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు, లలితా సహస్రనామ పారాయణం, దేవి స్తోత్ర పఠనం చేశారు. భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిపించారు.

## జోగులాంబ దేవి అలంకరణలో శ్రీ వాసవి మాత అమ్మవారు



ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు శ్రీ వాసవి కళ్యాణ మండపంలో దసరా మహోత్సవం సందర్భంగా శ్రీ వాసవి మాత అమ్మవారును జోగులాంబ దేవి అలంకరణలో గురువారం ప్రదర్శించారు. అమ్మవారి అలంకరణ ప్రదర్శనలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుని, తీర్థ ప్రసాదలు స్వీకరించారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను, కార్యదర్శి సనిశెట్టి లీలా భావనారాయణ, గౌరవ సలహాదారు మామిడి చెట్టు వెంకటేశ్వరరావు తదితరులు నేతృత్వంలో దేవి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

## మహిళలకు స్వచ్ఛ రంగోలి కార్యక్రమం




ప్రజాభూమి, పులివెందుల పులివెందుల పట్టణంలోని రాణి తోపులో మున్సిపల్ చైర్మన్ డా వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధర్వంలో స్వచ్ఛ రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వచ్ఛత హి సేవ 2025 లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా స్వచ్ఛ రంగోలి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి, రాణి తోపులో ఉన్న చెత్తను ఊడ్చి, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలిచిన మహిళలకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ మున్సిపల్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీబీసీ, మైభారత్ ఆధ్వర్యంలో విజయ ఫార్మసీ కళాశాలలో అంత్యోదయ దివస్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం, మేరా యువ భారత్ విజయవాడ సంయుక్తంగా, ఎనికేపాడు లోని విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఫర్ ఉమెన్‌లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా 'అంత్యోదయ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించాయి. తాత్వికుడు, సామాజిక కార్యకర్త మరియు రాజకీయ ఆలోచనాపరుడయిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ సమగ్ర మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, సమాజంలో అతి వెనుకబడ్డవారి అభ్యున్నతి కోసం కృషి చేసారు. సమాజంలోని చివరి వ్యక్తి యొక్క ఎదుగుదల స్వావలంబన, సమతుల అభివృద్ధి, సంక్షేమం ప్రాధాన్యాన్ని ఆయన "అంత్యోదయ"గా పేర్కొంటారు. ఆయన లక్ష్యం నేటికీ భారతదేశ సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రేరేపిస్తుంది.విజయవాడ సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేశ్ చంద్ర మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ అంకితభావాన్ని, అంత్యోదయ మిషన్ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ విలువలను ఆచరించి, శుభ్రమైన మరియు సమగ్ర సమాజ నిర్మాణానికి క్రియాశీలకంగా సహకరించాలని, అలాగే భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన ఫార్మాస్యూటికల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులకు రమేశ్ చంద్ర స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.విజయ ఫార్మస్యూటికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా. కె. పద్మలత విద్యార్థులు సామాజిక బాధ్యతతో కూడిన నాగరిక పౌరులుగా ఎదగాలని సూచించారు. కళాశాల విద్యార్థులు భవిష్యత్తులోనూ ప్రజా అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటారని హామీ ఇస్తూ, సీబీసీ మరియు మైభారత్ చేపట్టిన సంయుక్త కార్యక్రమాలను అభినందించారు.అంతకుముందు, ఫార్మాస్యూటికల్ డే (ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 25న జరుపుకునే వరల్డ్ ఫార్మాసిస్ట్స్ డే) సందర్భంగా ఫార్మసీ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆవిష్కరణల గురించి ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (%గావీదీ×%) నోడల్ ఆఫీసర్ అల్లు హరి కృష్ణ వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు.తరువాత, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మరియు అధ్యాపకులు, స్వచ్ఛత హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఉత్సాహంగా స్వచ్ఛోత్సవ్ 2025 కింద శుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గండేపల్లి లో స్వచ్ఛత హితసేవ ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాద్ కార్యక్రమం





ప్రజాభూమి గండేపల్లి. గురువారం మండల కేంద్రమైన గండేపల్లి లో మండల అభివృద్ధి అధికారి కె హరికృష్ణ సత్య రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు పాల్గొన్నారు. స్థానిక పిహెచ్సి ఆవరణలో తుప్పలను తొలగించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు వెంకన్నను ఉత్తమ పారిశుద్ధ్య సేవలు చేసినందుకు గాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బోల్లం రెడ్డి రామకృష్ణ, మండల అధికారులు డిప్యూటీ ఎంపీడీవో ఐ ఎం శ్రీనివాస్ పరిపాలన అధికారి కె చందర్రావు గ్రామ సెక్రెటరీ వి ఆర్ ఫణీంద్ర కుమార్ ఏపిఎం సన్యాసిరావు మరియు సచివాలయ సిబ్బంది పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు

## పేరవరం అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఏలేశ్వరం హెల్పింగ్ యూత్ వితరణ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం ఏలేశ్వరం మండలం లోని పేరవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వేమగిరి చిన్నఅనే అసామి పూరిల్లు గురువారం పూర్తిగా దగ్ధమైంది.ఈ విషయం తెలుసుకున్న ఏలేశ్వరం హెల్పింగ్ యూత్ సభ్యులు వేమగిరి చిన్న కుటుంబానికి బియ్యం,వంట సామాగ్రి, 2 వేల రూపాయల నగదు ని గురువారం వితరణ గా అందజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ యూత్ సభ్యులు ముద్దుల స్వరూప్, ఎస్కే అలీషా, బండి కోటి,రామ్ లాల్, పర్వత శివ, సిహెచ్ లక్ష్మణ్, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు అండగా ఉంటుంది

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల రోజులు ఎల్లకాలం ఒకేలా ఉండవని, నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా పార్టీ అండగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పూట మీ ప్రభుత్వం కుదేలవుతుంది అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూ స్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్య లను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికా రులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం అందరికీ ఆదర్శం

### - బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ



ప్రజాభూమి, వేంపల్లె పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం అందరికి ఆదర్శం అని బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ పేర్కొన్నారు. గురువారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలో బిజెపి నాయకురాలు సుష్మ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుష్మ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే తొలి ప్రభుత్వ ప్రయోజనం చేకూరాలన్న ఆంత్యోదయ ప్రేరణతో భారత సమగ్రాభివృద్ధికై కృషి చేసిన స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. జాతీయ వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అలుపెరగని కృషి చేసిన దార్శనికుడు అని అన్నారు. ఏకాత్మ మానవవాద సిద్ధాంతకర్త & జన్ సంఘ్ వ్యవస్థాపకులు అయినటువంటి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ఇప్పుడు ఉన్నటువంటి యువకులకు స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఉన్నత పాఠశాల కేటాయింపునకు కలెక్టర్ కు సిఫారసు

### సబ్ కలెక్టర్..వెంకట్ త్రివినాధ్



ప్రజాభూమి మార్కాపురం మార్కాపురం మండలంలోని పెద్ద యాచవరం గ్రామములోని ఎలిమెంటరీ పాఠశాల 2023 సంవత్సరములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్పు కావడం చేత, 215 మంది విద్యార్థులు ఉండడం చేత,కేవలం నాలుగు తరగతి గదులు మాత్రమే ఉండడం చేత, ప్రధాన ఉపాధ్యులు వారు అభ్యర్ధన మేరకు సర్వే నెం. 20-1C2 నందు గల 5 ఎకరములు ప్రభుత్వంభూమిని గుర్తించడమైనది.సదరు భూమిని కేటాయింపులు కొరకు శ్రీయుత సబ్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట త్రివినాగ్పరిశీలనచేసారు.సంబంధిత ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కి పంపిస్తున్నారని ఒక ప్రకటన లో సబ్ కలెక్టర్ తెలియజేసారు. తహసీల్దార్ చిరంజీవి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్, తహసిల్దార్



ప్రజాభూమి మార్కాపురం మార్కాపురం పరిధిలో ఉన్న పలు పెట్రోల్ బంకులను సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహ సిల్దార్ చిరంజీవి తనిఖీలు నిర్వహించారు. అనంతరం బంకుల యజమానులు ఆయిల్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే హనదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదు ఇచ్చిన సహించేది లేదని సబ్ కలెక్టర్ వెంకట త్రినాథ్ హెచ్చరించారు

## బిజెపి రాష్ట్ర నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు షబానా



ప్రజాభూమి మార్కాపురం మార్కాపురం విజయవాడలోని బిజెపి కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను మార్కాపురానికి చెందిన బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు షేక్ షబానా మర్యాదపూర్వకంగా కలిశారు.నవరాత్రులు సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని షేక్ షబానా తెలిపారు. రాష్ట్ర అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ ప్రెసిడెంట్, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ భాషను కూడా మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



ప్రజాభూమి మార్కాపురం. పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు అధ్యక్షతన పండిట్ దీన దయాల్ జయంతి నిర్వహించారు. పండిత్ దీన దయాల్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాగర్తి ఆంజనేయులు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు.ప్రవీణ్ జిల్లా మహిళా మోర్చా.అధ్యక్షులు. ఎం లక్ష్మీ డాక్టర్ కిరణ్ కుమార్ శివప్రసాద్ వలి రామయ్య మహబూబ్ ఖాన్, వెంకటేశ్వర్ రెడ్డి రాజు యాదవ్ పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

### ఏకగ్రీవంగా నూతన కమిటీ అధ్యక్షులు గా గుంటక సుబ్బారెడ్డి

ప్రజాభూమి,మార్కాపురం

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ కార్యవర్గ సమావేశం కాలేజీ రోడ్ లో గల శుభం కన్వెన్షన్ హాలు నందు బుధువారం సాయంత్రం న అట్టహాసం గా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా నలుమూలల నుండి వివిధ హోదాలలో ఉన్న మానవతా స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు హాజరై ప్రసంగించారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజం లో మానవ విలువలు దిగజారి పోతున్న తరుణంలో అది గమనించిన రామచంద్రరెడ్డి పేద ప్రజలకు సేవా చేయాలనే దృఢసంకల్పం తో ఈ సంస్థ ను స్థాపించడం జరిగిందన్నారు.. ఈ సంస్థ ద్వారా ఎజెండా లో రూపొందించుకున్న అంశాలను అమలుపరుచుకుంటూ పేదలకు సేవ చేస్తున్నామన్నారు..అనంతరం పాత కమిటీ కీ వీడ్కోలు పలికి, నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది..నూతన కమిటీ మార్కాపురం శాఖ అధ్యక్షులు గా గుంటక సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..కమిటీ సెక్రటరీ గా అన్నా రాము,ట్రెజరర్ గా తడికమల్ల శ్రీనివాసులు,సభ్యుల చేత జిల్లా కమిటీ నాయకులు ప్రమాణస్వీకారం చేయించారు..గత కమిటీ మూడు సంవత్సరాల కాలం నుండి గుంటక వనజాక్షి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు..ఈ కార్యక్రమం లో మానవతా స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు రవీంద్ర రెడ్డి,సోమిశెట్టి శ్రీనివాసులు,యలమందారెడ్డి, గుంటకవనజాక్షిచెన్నారెడ్డి,నరసింహారావు,ప్రవీణ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం , 26 సెప్టెంబర్, 2025


## భారతదేశంలోనే రిఫైన్డ్ బ్రౌన్ ఆయిల్ ఉత్పత్తిలో నెంబర్ వన్ అవార్డు అందుకున్న నాగ హనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:




భారతదేశంలోనే అత్యధిక వేగంగా నాణ్యత కలిగిన రిఫైన్డ్ రైస్ బ్రౌన్ ఆయిల్ ఉత్పత్తి చేసినందుకు గాను భారత దేశంలోనే పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు మండలం సింగవరం తోపాటు పలుచోట్ల ఉన్న శ్రీ నాగ హనుమాన్ ఆగ్రో ఆయిల్స్ నాగ హనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నాగ హనుమాన్ ఆగ్రో ఆయిల్స్ సంస్థలుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీ బి కె గోయెంకా ఎస్ ఈ ఏ అవార్డును ముంబైలో నాగ హనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నూకల రామకృష్ణ ఆధ్వర్యంలో డైరెక్టర్లు నూకల లక్ష్మణరావు నూకల బాలాజీ వైస్ ప్రెసిడెంట్ గురు శేఖర్ టెక్నికల్ డైరెక్టర్ భాస్కర్ లు అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు నాగ హనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఉద్యోగులు, కార్మికులు డ్రైవర్లు సిబ్బందికి అంకితం ఇస్తున్నామని యాజమాన్యం తెలిపింది

## నాయకుల కుల దేవతలతో రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు

ప్రజా భూమి, కామవరపుకోట



నాయకుల కుల దేవతలతో నాలుగో రోజు నాయక కులస్తుల రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తు న్నారు. విద్యక్షల్లో ఈరోజు మా కులదేవతలైనటువంటి పెద్దమ్మతల్లి, లక్ష్మీ దేవర, పాండవులు, పోతురాజు, నకులుడు, మొదలగు దేవతల ఫోటోలతో మా నాయక కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని విలే దీక్షలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కొమరం భీం నాయక్ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతుందని కొమరం భీమ సంఘ ప్రెసిడెంట్ అంక్యం రాంబాబు. జనరల్ సెక్రెటరీ గోధుమ మధుబాబు, ట్రెజరర్ మీనుగుల నరసింహారావు, ఇతర కుల పెద్దలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించి నాయకులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. మా పిల్లల చదువులు కాపాడండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, నారా లోకేష్ ని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని, అలాగే కలెక్టర్ ని వేడుకుంటున్నామన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ ఎమ్మెల్యేల ఫోటోలు లకు పాలాభిషేకం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



వంక వారి గూడెంలో ఏర్పాటు చేస్తున్న నేవీ డిపోకు కృషి చేస్తున్న ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ఫోటోకు, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఫోటోలకు బిజెపి జిల్లా మాజీ నాయకులు చాట్రాతి ప్రసాద్ ఇంటి వద్ద పెద్ద ఎత్తున పాలాభిషేకం నిర్వహించారు. జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీలో నిర్మాణం కాబోతున్న నేవీ ఆయుధాల డిపో కు మద్దతుగా నియోజకవర్గ బిజెపి గిరిజన మోర్చా కమిటీ పెద్ద ఎత్తున జేజేలు పలికారు. ఆయుధాల డిపో ఏర్పాటు కి కృషి చేస్తున్న ఎంపీ పుట్ట మహేష్ కుమార్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజులకు పాలాభిషేకం.ఆయుధ డిపో తో గిరిజన అభివృద్ధి తో పాటు మెరుగైన వైద్య **సేవలు విద్యా రంగం మరింత అభివృద్ధి..** స్టేట్ ఎగ్జిక్యూటివ్ బొరగం వెంకటలక్ష్మి,ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు ప్రసాద్,చాట్రాతి ప్రసాద్, కరి బండి నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల మోర్చా అధ్యక్షులు రామకృష్ణ, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, కేవస్ రామకృష్ణ, ఏడు మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధిలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి



ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామంలో గలఅభయ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి హనుమాన్ జంక్షన్ శ్రీరామ ఉత్సవ కమిటీ తరుపున హిందూ దేవాలయ గంట ( గంటకు ఒకసారి టైం ) ఒక భగవద్గీత శ్లోకం దాని యొక్క తాత్పర్యం రికార్డింగ్ చెప్తుంది. ఇందులో భాగంగా శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు తవ్వా పూర్ణ చంద్రరావు, నూకల బాలాజీ, నూకల రాఘవరావు, మంచం రాఘవ, పల్లపు అంకమ్మ బాబు, వడ్డి విజయ్, సత్యమణి తదితరులు పాల్గొనారు.

## మెగాడిఎస్సి లో ఎంపికైన అభ్యర్థులను అభినందిస్తున్న... ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి




రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ప్రోగ్రాంకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందుకునేందుకుగాను ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి, సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా నియామక పత్రాలను అందుకునే అవకాశాన్ని కల్పించు నందు తమకు ఎంతో ఆనందంగా ఉందని ఎంపికైన అభ్యర్థులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించినందుకు ఏలూరు నియోజకవర్గ నుంచి ఎంపికైన అభ్యర్థులు తమ సంతోషాన్ని స్థానిక ఎమ్మెల్యే తో సైతం పంచుకున్న సందర్భంలో కొందరు అభ్యర్థులైతే భావోద్వేతానికి గురైన సందర్భాలు కూడా ఉండడం పలువురిని ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో ఎంపికైన అభ్యర్థులు తమ సంతోషాన్ని స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి పంచుకొన్నారు.

## నాయకుల కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందే

### వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కరీంనగర్ - విజయరాజు

ప్రజాభూమి, కామవరపుకోట



పూర్వం నుండి ఎస్టీ సర్టిఫికెట్లు పొందుతున్న నాయకులకు తక్షణమే కుల వివేకాన పత్రాలు ఇవ్వాలని వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. గత నాలుగు రోజుల నుండి తాసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న కొండగుడు నాయకులు పేటకు చెందిన నాయకులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని, తన కామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నానని, మా నాన్నగారు ఇదే ప్రాంతంలో 35 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయుల పని చేశారని ఆయన గుర్తు చేశారు. నాటి నుండి నీటి వరకు ఇస్తున్న కులదీవీకరణ పత్రాలు 2019లో ఆపేయడం సమంజసం కాదని అన్నారు. తనతో పాటు తన స్నేహితులనేకమంది నాయకుల కులస్తులు వివిధ హోదాలో ఉన్నారని గుర్తు చేశారు. ఏది ఏమైనా కూల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే అంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయింకుల సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కప్పగంతుల రామకృష్ణ అవధానులు, రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి తమ్మిశెట్టి గిరిజ సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్సిపి మాజీ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గుర్రాల రవి, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్రావు, కామర్పుకోట పంచాయతీ ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు, రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.

## నాయకుల కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్స్ కోసం తాసిల్దార్ తో చర్చ

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం నాయక్ పేట గ్రామం వారు ఎస్టి సర్టిఫికెట్ కోసం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంతో స్థానిక తహసీల్దారి ఎలిజా చర్చించారు. సంఘీభవంగా చింతలపూడి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ కంభం విజయరాజు హాజరై గ్రామస్తులందరికి ఎస్టి కులం సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది, ఎస్టి కులం సర్టిఫికెట్ లేకపోవడంతో ఎన్నో అవకాశాలను కోల్పోయిన నాయక్ లందరికి న్యాయం చేయాలని తాసిల్దార్ తో మాట్లాడి, సమస్యకు పరిష్కారం చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గిరిజ సుబ్రహ్మణ్యం , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గురజాల పార్థసారధి , జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కప్పగంతుల రామకృష్ణ అవధానాలు, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు , సీనియర్ నాయకులు, వీరి శెట్టి గూడెం పంచాయతీ సర్పంచి రామన్నపాలెం దేవరపల్లి మోహనరావు, ఉప్పలపాడు యేసుపాదం , ఎంపీటీసీ బొల్లు సత్య నారాయణ , మేడంకి చిన్న, సుబ్రహ్మణ్యం , సిద్దిరాజు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## దెందులూరులో భాజపా ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు

### పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు గురువారం పార్టీ సిద్దాంత కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా దెందులూరు మండలం దెందులూరు పంచాయతీ లో గల పారిశుధ్య కార్మికుల కు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం మరియు పరిసరాలుపరిశుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా భాజపా ఉపాధ్యక్షులు గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ , దెందులూరు మండల భాజపా అధ్యక్షులు శ్రీమతి చీకటి లక్ష్మీ ప్రసన్న , మండల మహిళా మోర్చా అధ్యక్షులు పొన్నం నళిని , ఓ బి సి మోర్చా అధ్యక్షులు కొల్లూరి చంద్రమోళి ,సీనియర్ నాయకులు పింగుల నాగ మోహన్, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ , మండల తహశీల్దార్ సుమతి , రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ , బీజేపీ యాక్టివ్ మెంబెర్స్ మేరుగ వీర్రాజు,జోస్యుల చంద్ర శేఖర్,చింతాడ వెంకన్న బాబు ప్రభు చౌదరి, సచివాలయం, రైతు సేవా కేంద్రం ఉద్యోగస్తులు మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్కడ పరిశుభ్రత ఉంటుందో అక్కడ పండుగలు ఆనందం రెట్టింపు అవుతాయి

### ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ యండి బి.అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి



ఏలూరు పంపుల హెడ్ వాటరు వర్క్స్ వద్ద గురువారం "స్వచ్ఛతా హి సేవ - 2025" భాగంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" అనే థీమ్‌తో ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ యండి బి.అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా మొక్కలు నాటి, చెత్తచెదారం వేరివేసి ప్రత్యేక శుభ్రతా డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ యండి బి.అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న "స్వచ్ఛతా హి సేవ - 2025" కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" అనే థీమ్‌తో పంపుల హెడ్ వాటరు వర్క్స్ లో అందరుకలిసి ప్రత్యేక శుభ్రతా డ్రైవ్‌లో పాల్గొనుట ప్రతి ఒక్కరిలో ఆలోచన, స్పూర్తి కలగడం ఏలూరు జిల్లాలో పాల్గొనుట నాకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. కనీసం రోజుకు కొంత సమయం కేటాయించి స్వచ్ఛందంగా ముందుకువచ్చి శ్రమదానంలో పాల్గొంటే ఆరోగ్యవంతమైన పట్టణాలు, గ్రామాలుగా కళకళ లాడతాయని అన్నారు. ఎక్కడ పరిశుభ్రత ఉంటుందో అక్కడ పండగలు ఆనందం రెట్టింపు అయ్యి, సంతృప్తి కలుగుతుందన్నారు. మంచిసేవలు అందించిన క్లాప్ మిత్రాలకు అక్టోబరు 02వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే విజయవాడలో సభలో బహుమతులు, సన్మానాలు చేసి గౌరవిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ - 2025 కార్యక్రమం జిల్లా అంతటా పరిసరాలు పరిశుభ్రత, మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఒక్క రోజుతో పరిమితం కాకుండా ప్రతిరోజు కొంత సమయం కేటాయించి నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తీసి పరిసరాలను శుభ్రపరచడం వలన, మనకు ఆరోగ్యంతో పాటు చెత్తను తరలించే ఖర్చులు తగ్గుతాయని, ఆ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడానికి అవకాశం కలుగుతుందిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిప్యూటీ కమీషనరు బి.శివారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఏలూరు యుడిఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాదు, మార్కెట్ యార్డు చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో-ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, ప్రముఖులు,ప్రజలు, నగరపాలకసంస్థ ఉద్యోగులు, వార్డు సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెంలో క్లీనింగ్, స్వచ్ఛభారత్

ప్రజాభూమి; బుట్టాయగూడెం



భారత ప్రధాని మోదీ పిలుపు మేరకు బుట్టాయగూడెంలో క్లీనింగ్ మరియు స్వచ్ భారత్ కార్యక్రమం చేపట్టారు . సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, పంచాయితీ కార్యదర్శి దేవ ప్రియుడు ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది, జనసేన పార్టీ నేతలు పాల్గొని బస్టాండ్ ప్రాంతాన్ని శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా వ్యాధులు ప్రజలే అవకాశం ఉన్నందున, ప్రజలు కాచి చల్లారిన నీటిని తాగాలని సర్పంచ్ వెంకాయమ్మ సూచించారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా ఉంచి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని అన్నారు. నివాసిత ప్రాంతాలలో, పరిసరాలను అపరిశుభ్రం చేయకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పెంపుడు పశువులను జంతువులను నివాసిత ప్రాంతాలకు దూరంగా ఉంచాలని అన్నారు. మురుగునీరు రహదారుల పైకి వదలకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతే సామాజిక పరిశుభ్రతకు, ఆరోగ్యానికి దారితీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి, డి ఈ, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు వై. ఏడుకొండలు, కార్యదర్శి మానికల దుర్గారావు, కోనే రామకృష్ణ, పాల్గొన్నారు

## లలితా పీఠంలో అన్నపూర్ణ దేవిగ ప్రత్యేక పూజలు నిర్వహణ

ప్రజా భూమి, కామవరపుకోట



లలితాశ్రీపీఠం నందు లలితా అమ్మవారు అన్నపూర్ణాదేవిగా పూజలు అందుకున్నారు. ఉదయంఅమ్మవారికి అష్టోత్తర శతనామలు పు ష్పార్చన అర్చకులుశ్రీనివాసాచార్యులు నిర్వహించారు. అనంతరం యజమానులచే భక్తులచ శ్రీచక్రమునకు గోక్షీరాభిషేకము, త్రిదేవీ అష్టోత్తరములతో కుంకుమార్చన, శ్వేత తండులములతో పూజా నిర్వ హించారు. సుదర్శనం. దుర్గబాబు అన్నపూర్ణదేవీ అవతార విశిష్టతను భక్తులకు తెలియజేసారు. లలితా సహస్రనామ స్తోత్రము, అన్నపూర్ణా స్తోత్రములు పారాయణ చేసారు. తదుపరి తీర్ధప్రసాద వినియోగం జరిగింది. అనంతరం అన్నసమారాధన నిర్వహింప చేశారు.

## శ్రీ శ్రీ కాత్యాయని దేవి అవతారంలో పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



దేవీ నవరాత్రుల సందర్భంగా జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాములు వారి గూడెం లోని రామాల యం వద్ద అమ్మ వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి . అక్టోబర్ రెండో తేదీ వరకు కు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు చెప్పారు. నాలుగవ రోజు శ్రీ శ్రీ కాత్యాయని దేవి అవతారంలో అమ్మవారికి కొటారి ప్రసాదు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. అమ్మవారికి నిమ్మకాయల దండ, బూరెలు, ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం సాయంత్రం మహిళా భక్తుల ఆధ్వర్యంలో దేవి స్తోత్రాలు, లలిత సహస్ర పట్టిస్తున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు భజన కాలక్షేపం, అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు.

## జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాలలో భూసేకరణ నిలుపుదల చేయాలి ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం డిమాండ్



ప్రజాభూమి బుట్టాయగూడెం.

బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణను నిలుపుదల చేయాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం డిమాండ్ చేసింది. ఆదివాసి జెఏసి సమావేశం గురువారం బుట్టాయగూడెంలో నిర్వహించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మైదాన ప్రాంత మండలాలలో ఉన్న అడవులను సేకరించి పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించి ఆ ప్రాంతాన్ని షెడ్యూల్ ప్రాంతంగా నోటిఫై చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే వివాదాలలో ఉన్న వేల ఎకరాల భూములను సేకరించి పోలవరం నిర్వాసితులకు కేటాయించటం వల్ల భూవివాదాలతో స్థానిక ఆదివాసీలు నిర్వాసిత ఆదివాసీలు నిరంతరం గొడవలు పడుతూ, కొట్లాడుకుంటూ అశాంతితో జీవిస్తున్నారని అన్నారు. షెడ్యూల్ ప్రాంతం అయినందున వనరులు లేక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగంతో ఆదివాసీలు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం రెండు మండలాలలోనికి ఏడు మండలాల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులని తీసుకువచ్చి పునరావాసం కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల్లో భూ సేకరణ నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా మరియు వైఎస్ఆర్ జిల్లా రంపచోడవరం డివిజన్ షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న కొయ్యలగూడెం, గోపాలపురం, చింతలపూడి,నల్లజర్ల, గోకవరం మొదలగు మైదాన ప్రాంత మండలాలలో ఉన్న అడవులను సేకరించి, పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించి, ఆ ప్రాంతాన్ని షెడ్యూల్ ప్రాంతంగా నోటిఫై చేయవలసినదిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు మాట్లాడుతూ జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం, పోగొండ రిజర్వాయర్, జల్లేరు రిజర్వాయర్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వన్యమృగాల అభయారణ్యం, 366 బిబి జాతీయ రహదారి ఇలా అనేక ప్రాజెక్టుల వల్ల ఈ రెండు మండలాల్లో జనసాంద్రత పెరిగి నిరుద్యోగం, ఉపాధి లేకపోవడం వల్ల తీవ్రమైన ఆవేదనతో ఉన్న ఆదివాసులకు ఆయుధ కర్మగారం తీసుకురావడం శాపంగా పరిణమించింది అన్నారు. మూడుసార్లు గ్రామసభ వ్యతిరేకంగా తీర్మానించినప్పటికీ అధికారులు, పార్లమెంటు సభ్యులు, ప్రజాప్రతినిధులు ఆదివాసి అభిప్రాయాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవటం సమంజసం కాదని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కొరకు, ఆదివాసీ నాయకులతో చర్చించడానికి సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిది కాదని హితోపలికారు. ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం గంగరాజు, జిల్లా కార్యదర్శి కోర్స నాగేశ్వరరావు, కుంజా రమేష్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పూసం శ్రీను, కారం వెంకటేశ్వరరావు, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం శ్రీనివాసరావు, ఆదివాసీ నాయకులు కంగాల శ్రీనివాసరావు, మడకం దుర్గారావు, చోడెం దుర్గారావు మడకం రమేశ్, కొమరం రాము, బుద్ధులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన విజయవాడ వెళ్లే భవాని భక్తులకు జగ్గంపేటలో ఆతిథ్యం -నిర్వహణ కర్త పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి.జగ్గంపేట.



జగ్గంపేటకు చెందిన పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.అయ్యప్ప భక్తులు, భవానీభక్తులు,వేల మంది భక్తులు సేద తీరుతున్న వైనం.ప్రముఖ ఆద్యాత్మికవేత్త, షిరిడీసాయి ఉపాసకులు శ్రీశర్మమాట్లాడుతూ అన్నిదానములకంటే అన్నదానమే గొప్పదని ,అతి చిన్న వయసులో ఇంతటి మహోన్నత కార్యాలను నిర్వహిస్తున్ననాగేంద్ర చౌదరికి భగవంతుడు మంచి ఆరోగ్యం తోపాటు,రాజకీయ అండ దండలు అందించాలని దీవించారు.ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం పూర్వజన్మ సుకృతం అంటూ కాకినాడ జిల్లా, జగ్గంపేట కు చెందిన భారతీయ హైందవ ధర్మ సేవా రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాలు వర్ణించలేనివి. గత ఎనిమిది సంవత్సరాల నుండి కాలినడకన వెళ్లే భవానీ భక్తులకు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం తో పాటు విశ్రాంతి తీసుకోవడానికి తగిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. భక్తులు కాలినడకన వెళ్లడం వలన వారికి కొన్ని శారీరక ఇబ్బందులు వస్తాయి. అటువంటి ఇబ్బందులకు తగిన వైద్యసేవలతో మందులు కూడా సమకూరుస్తున్నారు భవాని భక్తులే కాకుండా సంవత్సరం పొడవునా జాతీయ రహదారికి ఆనుకుని జగ్గంపేట గ్రామం ఉండడం వలన ఈ గ్రామానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ గ్రామం మీదుగా వెళ్లే ప్రతి యాత్రికులకు తగిన ఆతిథ్యం ఇస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, టెక్కలి, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ఇలా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఇక్కడ ఆతిథ్యం పొందుతున్నారు. భవానీలకు చేసే సేవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేసే నాగేంద్ర చౌదరిని పలువురు అభినందిస్తున్నారు. ఈయన చేసే సేవా కార్యక్రమాల పట్ల భవాని భక్తులు, యాత్రికులు ఎంతో ఆనందిస్తున్నారు. ప్రతిసంవత్సరం మేముయాత్రకు వెళ్ళేటప్పుడు ఇక్కడే ఆతిథ్యం పొందుతున్నామని పలువురు భక్తులు తెలియజేశారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ ఒజిమూవీ విడుదల సెలెబ్రేషన్స్

ప్రజాభూమి ప్రతినిది, జగ్గంపేట



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నటించిన ఒజి మూవీ రిలీజ్ సందర్భంగా జగ్గంపేట టౌన్ లో కృష్ణవేణి థియేటర్ వద్ద పండగ వాతావరణం నెలకొంది. జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పవన్ అభిమానులు జనసైనికులు భారీ కేక్ ను కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఒజి ఒజి అంటూ అభిమానులు తన అభిమాను హీరోకి ముందుగా శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఒజి మూవీ ఇండస్ట్రీ రికార్డ్స్ బ్రేక్ చేస్తదాని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

## సి.రాయవరంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సి.రాయవరం గ్రామంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసంవైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలు, క్యాన్సర్ అనారోగ్య సమస్యలు సతమతమవుతున్న రోగులను గుర్తించి వైద్య సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశం గా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని కోటమి శ్రేణులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు మీ కోసం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సి.రాయవరం కూటమి నాయకులు డాక్టర్స్ ,నర్సులు, అంగన్వాడీ సిబ్బంది. సచివాలయం సిబ్బంది స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రజా శ్రేయస్సు కోసమే ముందుకు సాగిపోతుందని కూటమి నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో పాల్గొన్న కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఆరోగ్య శాఖ అధికారులు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ గురువారం కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ హాజరయ్యారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్,రక్త పోటు,మధుమేహం, నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ కాన్సర్ మొదలైన వ్యాధులకు నిర్ధారణ పరీక్షల నిర్వహించారు.వ్యాధి సంబంధిత మందులను రోగులకు అందించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి వీరన్న,పంచాయతీ కార్యదర్శి వర్మలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.అందులో భాగంగానే ప్రతి గ్రామంలో వైద్య సేవలు ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్నామని తెలిపారు.గ్రామాలలో మహిళలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీడివో సిహెచ్ రవికుమార్ వర్మ,నాయకులు ఆకుల నాని,తోట హరి,ఆశా వర్కర్లు,వైద్య శాఖ అధికారులు,కన్నబాబు మాస్టర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి నిధుల దుర్వినియోగం పై కూటమి శ్రేణులు ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిధులు, ఆభరణాల దుర్వినియోగం పై భక్తుల ఆగ్రహంగురువారం వ్యక్తం చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ )కి చెందిన నిధులు, ఆభరణాలు గత వైస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో దుర్వినియోగానికి గురయ్యాయని తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. కోట్లాది మంది భక్తుల హృదయ పూర్వకంగా సమర్పించిన హుండీ నిధులు, శ్రీ ఆలయానికి అంకితం చేసిన విలువైన ఆభరణాలు వేరే దారిలో మళ్లించబడ్డాయన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి.ఈ దుర్వినియోగం పై ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భక్తులు, గ్రామస్తులు, స్థానిక టిడిపి నాయకులు కలిసి "మహా పాపం" పేరుతో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. "భక్తుల నమ్మకాన్ని వంచించడం, శ్రీ వెంకటేశ్వర స్వామి సంపదను దుర్వినియోగం చేయడం ఏకంగా అపరాధమే కాక మహా పాపం కూడా" అని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు.

### ఏలేశ్వరం మండలం ఎర్రవరంలో ఆందోళన

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకయ్య ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, దేవాలయ ఆస్తి రక్షణ కోసం స్వరాన్ని ఎత్తారు.గ్రామస్తులు మాట్లాడుతూ, "స్వామి కోసం భక్తులు ప్రతీ ఒక్క రూపాయి కూడా భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు. అలాంటి పవిత్రమైన నిధులను మోసం చేసి దుర్వినియోగం చేయడం చాలా పెద్ద దోషం. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంపై జరిగిన ఈ దోపిడి పై విచారణ జరపాలని డిమాండ్చేసారు.ప్రజల్లో తలెత్తిన చర్చల దృష్ట్యా, భక్తులు మరియు టిడిపి నాయకులు కలసి గత వైస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన ఈ దోపిడీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. నిజంగా నిధులు, ఆభరణాలు ఎక్కడికి మళ్లించబడ్డాయో, ఎవరెవరు ఇందులో ప్రమేయం ఉన్నారో వెలికితీయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

## తుమ్మలపల్లి రమేష్,చదలవాడ బాబీ ఆధ్వర్యంలో జగపతి నగరం లో ఘనంగా ఓజి సినిమా విడుదల వేడుకలు

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం జగపతినగరం సూర్యరామా థియేటర్లో ఓ జి సినిమా విడుదల వేడుకలు కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సినిమా విడుదల సందర్భంగా కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి నివాసం నుండి భారీ బైక్ ర్యాలీతో,తీన్మార్ డప్పులతో ర్యాలీగా బయలుదేరి జగపతినగరం శ్రీ సూర్య రామా థియేటర్ వరకు ఊరేగింపుగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా చదలవాడ బాబి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఓజి సినిమా విడుదల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు బాబీ యువసేన టీంతో పాటు అంబటి బుజ్జి,కరణం నాగ తాతాజీ నాయుడు,చిక్కాల కల్కి భగవాన్ బ్రదర్స్,గంధం ప్రభాకర్,ఎలుబండి శివ,నాగబోయిన శివ,లంక సత్యనారాయణ,యల్లపు దొరబాబు,పాతిరెడ్డి శేఖర్,వడ్డాది వీరబాబు,యల్లపు శివ,బొలిశెట్టి దొర,గొల్లపల్లి నాగ సతీష్,బొండా నందిబాబు,లోవ ఎన్ టి ఆర్, బొండా రమణ,నక్కా మణికంఠ, జనసైనికులు,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## విజయదశమి పర్వదినానికి ముందు సరదా నవరాత్రి ఉత్సవాలు..

### ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పసుపు రంగు దుస్తులు ధరించిన అసెంబ్లీ సమావేశంలో..

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



విజయదశమి పర్వదినానికి ముందు తొమ్మిది రోజులపాటు జరిగే శారద నవరాత్రి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటాయి. ముఖ్యంగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో జరిగే అమ్మవారి నవరాత్రి అలంకరణలు విశేష ప్రాధాన్యతను కలిగివుంటాయి. ప్రతి రోజూ దుర్గమ్మను ఒకో రూపంలో, ఒకో అలంకారంలో దర్శించుకోవడం భక్తులకు మహా భాగ్యంగా భావిస్తారు.ఈ ఉత్సవాలలో భాగంగా, రాష్ట్ర అసెంబ్లీలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రతిరోజూ అమ్మవారి అలంకారానికి తగిన రంగులోనే దుస్తులు ధరించి సభకు హాజరుకావాలని మహిళా ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకున్నారు.గురువారం అమ్మవారి శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం సందర్భంగా, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా కూడా పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ వాతావరణం పసుపు మయం అయ్యి, ప్రత్యేక శోభను సంతరించుకుంది.ఈ పవిత్ర సందర్భాన్ని మరింత అర్థవంతం చేస్తూ, టి.డి. జనార్దన్ 1984 ఆగష్టు నెలలో తెలుగు దేశం పార్టీలో ఏర్పడిన 32 రోజుల సంక్షోభంపై రచించిన "ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం %-% సజీవ చరిత్ర" పుస్తకాన్ని గౌరవ మహిళా సభ్యులందరికీ అందజేశారు.

## జ్యోతిష్య కళానిధి గా బిరుదును అందుకున్న మామిళ్ళపల్లిఅయ్యప్ప


ప్రజాభూమి ప్రజాభూమి జగ్గంపేట.




రాజమండ్రి లో జరిగిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వారి ఆధ్వర్యం లో జరిగిన జ్యోతిష్య సమ్మేళనం లో రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వాస్తు,జ్యోతిష్య పండితులతో సభను నిర్వహించారు. వాస్తు,జ్యోతిష్య శాస్త్రాలలో ప్రతిభను కనబరచిన పండితులకు పురస్కారాలతో పాటు బిరుదును ప్రదానం చేశారు.జగ్గంపేట కు చెందిన ప్రముఖపురోహితులు, వాస్తు,జ్యోతిష్యపండితులు, అర్చక,పురోహిత విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన మామిళ్లపల్లి అయ్యప్ప గారు జ్యోతిష్య,వాస్తు శాస్త్రాల పట్ల వారు చేసిన పరిశోధనలను గుర్తించి వారికి "జ్యోతిష్య కళానిధి" అనే బిరుదును,పురస్కారాన్ని కంచి ఆస్థాన సిద్ధాంతి పంచాంగ కర్త శ్రీ ఎల్ ఎస్ సిద్ధాంతి , పుచ్చా శ్రీనివాసరావు,పాలపర్తి శ్రీకాంత్ , ఇంద్రకంటి గోపాలకృష్ణ శర్మ,మహీంద్ర వంటి ప్రముఖుల చేతులమీదుగా పురస్కారం ప్రధానం చేసారు. ఈ అవార్డ్ రావడం పట్ల అయ్యప్ప కి జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లితండ్రులు,జగ్గంపేట పురోహితులు,గురుస్వామి మామిళ్లపల్లి రామకృష్ణ,రాధాదేవి, ధర్మపత్ని మౌనిక, పిల్లలు ఆశ్రిత్,ఐశ్వర్యలతో పాటు రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి పోతవర్జుల పురుషోత్తమ శర్మ, అర్చక,పురోహిత విభాగ అధ్యక్షులు కలసపాటి లక్ష్మీ నారాయణ,జగ్గంపేట మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు,నియోజకవర్గ అధ్యక్షులు భూపాలపట్నం ప్రసాద్,పట్టణ అధ్యక్షులు గురజాపు సోమసుందరం,కార్యదర్శి కూచిమంచి రవి,తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు..

## మహిళలు, పిల్లల ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మహిళలు, పిల్లల ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, దేశవ్యాప్తంగా సెప్టెంబర్17 నుంచి అక్టోబర్ 2 వరకు గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించి, వారి ఆరోగ్యాలు మెరుగు పరచటానికి పూనుకుందని, దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారనీ జిడిగుప్ప పి హెచ్ సీ డాక్టర్ నిరంజన్ కుమార్ అన్నారు. మండలంలోని పోచవరం పంచాయతీ పరిధిలోని మారుమూల గిరిజన ప్రాంతమైన పోచవరం గ్రామంలో 'స్వస్త్ నారి సశక్త్ అభియాన్ కార్యక్రమం ను డాక్టర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 66 మంది రోగులకు వైద్యం అందించి, రోగులకు సంబంధిత ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు నిరంజన్ కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపూర్వమని, ప్రధానమంత్రి మోదీ మహిళలకు ఆరోగ్యం అన్నింటి కంటే ప్రధానమని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం పదిలంగా ఉంటుందని నమ్ముతూ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్, హీవి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం లో స్వచ్ఛతే సేవ కార్యక్రమం పాల్గొన్న నూతన ఎంపీడీవో రవికుమార్ వర్మ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాత్ కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవికుమార్ వర్మ, మండల ఆర్టికల్చర్ అధికారి దివ్యశ్రీ లు ముఖ్య అధితులు గా హాజరయ్యారు. ఈ గ్రామం లో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల తో వారు మాట్లాడుతూ తమ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు. అనంతరం గ్రామ పారిశుధ్య కార్మికులకు సన్మానం చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికుల కృషివల్లే గ్రామాలు ఆరోగ్యకరంగా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకా రావు, గంగిరెడ్ల మణికంఠ,తోట వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వర్మ, ఆకుల నాని, గ్రామ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 రగ్బి స్కూల్ గేమ్స్ పోటీలకు 24 మంది ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఈరోజు ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి కేశవరావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 రగ్బి బాలబాలికల ఎంపికలను ప్రారంభించారు ఈ సెలక్షన్ ట్రైల్స్ కు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలమూలల నుండి 110 మంది బాలబాలికలు పాల్గొన్నారు ఈ సెలక్షన్ ట్రయల్స్ ఫిజికల్ డైరెక్టర్ రత్న సామ్యూల్ పర్యవేక్షతన జరిగాయి ఇందులో ఎంపికైన వారందరూ త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రగ్బి పోటీల్లో పాల్గొంటారన్నారు ఈ సెలక్షన్స్ లో టెక్నికల్ అఫీషియల్ గా పీడీలు పి పద్మ. గోవింద్ పి లక్ష్మణరావు బి కృష్ణార్జున వంశీ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో డి రామకృష్ణ.కే చిన్నబ్బాయి పల్లా సురేష్ పాల్గొన్నారు

## యర్రవరంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో పాల్గొన్న కూటమి శ్రేణులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఈనెల 17వ తేదీన ప్రారంభమైన పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా యర్రవరం సచివాలయం 2లో సుపోసిత్ భారత్ సక్షం భారత్ కార్యక్రమాన్ని అంగన్వాడీ సిబ్బంది గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ పద్మావతి, స్థానిక కూటమి నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ హాజరయ్యారు.గర్భవతులు,బాలింతలు తీసుకోవలసిన ఆహారాలపై అవగాహన కల్పించారు.స్థూలకాయ నివారణ,శిశు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు,బాల్య దశ సంరక్షణ,పిల్లల పట్ల పురుషుల భాగ స్వామ్యం,సమన్వయ చర్యలు,సమగ్ర పోషణకు బలమైన అడుగు అనే విషయాలపై అవగాహన కల్పించారు.కిషోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు,అంగన్వాడీ చిన్నారులతో యోగా కార్యక్రమాలు,చిన్నారులకు అపార్ ఆధార్,అభా కార్డ్స్ వంటి పలు అంశాలను నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ విద్యార్థులు తల్లులకు క్విజ్ పోటీ చేపట్టారు. తండ్రులకు ఆడబిడ్డలతో బైక్ పోటీలు నిర్వహించారు. అనంతరం రుచికరమైన వంటలు చేసిన పలువురు తల్లులకు బహుమతులు అందజేశారు.అలాగే అంగన్వాడీ చిన్నారులకి అన్నప్రాసన కార్యక్రమం నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకారావు చేతుల మీదుగా జరిపించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చక్రవేణి,పంచాయతీ కార్యదర్శి వర్మ,అంగన్వాడీ టీచర్లు ఎస్ఎల్ వి నాగమణి,పి అనంత,ఎస్ అమ్మాజీ,పి చంద్రావతి,కె బుజ్జమ్మ, కె కరుణ జ్యోతి,హెల్పర్లుఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ యేసురత్నం చేతుల మీదుగా పేద మహిళలకు చీరల పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల కేంద్రంలోని వడ్డీగూడెం పంచాయతీ పరిధిలోని బి.సి కాలనీ గ్రామంలోని ఎఫ్ జె సి సి త్రీయేక దేవర్చనాలయం చర్చి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం పేద కుటుంబాలకు దేవజనులు యేసురత్నం, ఉంగుటూరి అలివేలు చేతుల మీదుగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చర్చ పాస్టర్ మాట్లాడుతూ దేవుడి కృప మాయందు ఉన్నంతవరకు ఎప్పుడు ప్రజలకు అండగా నిలుస్తామని వృద్ధులు చేసేసహాయ కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆనందంగా ఉందని దేవుని ప్రేమను బట్టి మునుముందు ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో దేవజనులు, గ్రామ ప్రజలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం , 26 సెప్టెంబర్, 2025


## అక్రమ మద్యము పై కేసులు నమోదు చేయండి

### అనంతపురం ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఏఈఎస్ నరసింహులు



ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం డివిజన్ పరిధిలో అక్రమ మద్యంపై అధికంగా కేసులు నమోదు చేయాలని అనంతపురం ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య,ఏ ఈ ఎస్ నరసింహులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు ధర్మవరంలోని ఎక్సైజ్ ప్రోహిబిషన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం వారు పలు రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.తదుపరి వివిధ కేసులను పరిశీలించి నాటు సారాయి గూర్చి కర్ణాటక మద్యం గూర్చి వివరిస్తూ తగిన జాగ్రత్తలను పాటిస్తూ వాటిని నివారించాలని ఆదేశించారు. దసరా పండుగ సందర్భంగా ఎక్కువ కేసులు నమోదు చేయాలని,రూట్ వాచులు నిర్వహించి,ఎక్సైజ్ శాఖ కు మంచి గుర్తింపు తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం సిఐ.చంద్రమణి, ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ



ప్రజాభూమి, మదిగుబ్బ

ముదిగుబ్బ మండల కేంద్రంలోని సచివాలయం 1, 2 ల పరిధిలో గురువారం క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇదేవిధంగా ఆయన అడవి బ్రాహ్మణపల్లి తండా లోను పంపిణీ చేశారు. కాటుదారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా డీలర్లు, సచివాలయ సిబ్బంది పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అన్నమనేని ఆనంద్, మల్లెల నారాయణస్వామి, గోనుగుంట్ల డిష్ రామాంజనేయులు, హరి, ఎల్ నారాయణస్వామి, చికెన్ తిరుపాలు, గురప్ప, బాలకృష్ణ, వినయ్ కుమార్, సూర్యనారాయణ, డీలర్ చంద్రసేన తదితరులు ఉన్నారు.

## 26 నుండి డిగ్రీ రెండో విడత దశ అడ్మిషన్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



డిగ్రీ రెండో విడత అడ్మిషన్లకు ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి గురువారం పేర్కొన్నారు. ఇప్పటి దాకా రిజిస్టర్ చేసుకోని విద్యార్థులు, డిగ్రీలో చేరాలనే ఆసక్తి గల విద్యార్థులు 29లోపు రిజిస్టర్ చేసుకోవచ్చునని చెప్పారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఈ నెల 27 నుండి 29 వరకు ఉంటుందని, 29 నుంచి అక్టోబర్ 1 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు. గతంలో రిజిస్టర్ చేసుకుని అప్లికేషన్ పెండింగ్ లో ఉన్న వారు, తిరస్కరించబడిన వారు తిరిగి తమ లాగిన్ ద్వారా సర్టిఫికెట్లను అప్ లోడ్ చేసుకోవాలన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోని వారు, ఇతర కళాశాలలు, కోర్సుల్లో చేరి మార్చుకోవాలనుకున్న వారు కావాలనుకుంటే ఆప్షన్లు ఇచ్చుకోవచ్చునని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాల పని దినాలలో సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ లో మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ, ఆయన శంకరాచార్య బోధనలను స్ఫూర్తిగా తీసుకొని యువతను చైతన్య పరచారన్నారు. సమైక్య భారతాన్ని ఉత్తేజపరిచేందుకు ఉపాధ్యాయ చేసిన కృషిని కొనియాడారు. భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నాడు. ఈ క్రమంలో బిజెపి జిల్లా నాయకులు హరీష్ గుప్తా, సీనియర్ నాయకులు ఆదిమూర్తి, గంగాధర్,మండల ఉపాధ్యక్షులు శేఖర్, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి

### వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకట కృష్ణారెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు



శెట్టి వారి పల్లె ,యామవరం రైతు సేవా కేంద్రాలలో యూరియా నిలువ ఉందని, అలాగే మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి మా రెడ్డి కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 కిలోల 20,20,0,13 ఎరువు, అలాగే డి ఏ పి 50 కిలోల బస్తా 1400 రూపాయలతో దొరుకుతుందన్నారు. అలాగే మండలంలోని సెట్ వారి పల్లె, యామవరం రైతు సేవా కేంద్రాల్లో యూరియా ప్రస్తుతం 19. 8 మెట్లు టన్నుల (440 బస్తాలు) ఉన్నాయని కావలసిన రైతులు వారి పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డు తీసుకొని పద్ధతి ద్వారా యూరియా బస్తాలు తీసుకోవాలన్నారు. అయితే యూరియా ధర 266.50 పైసలు మాత్రమే చెల్లించాలన్నారు. ఎరువులు మాత్రం 60 టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు రైతులు అవసరం మేరకే యూరియాను తీసుకెళ్లాలన్నారు యూరియా ఎక్కువ వాడడం వల్ల పంటలకు దుష్ప పరిమాణాలు ఉంటాయని అవసరం మేరకే వినియోగించుకోవాలని అన్నారు.

## స్వచ్ఛ హిందూపురం నిర్మాణంలో భాగస్వాములు కావాలి

-పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

-పి.ఎం. సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోజూ ప్రతి ఒక్కరూ ఒక గంట శ్రమించి స్వచ్ఛ హిందూపురం నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం హిందూపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ మున్సిపల్ పార్క్ వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతాహి సేవలో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్, కమిషనర్, అధికారులు,




స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్, స్థానిక మహిళలు తదితరులతో మున్సిపల్ పార్కులో, అక్కడి చుట్టుపక్కల పరిసరాలలో చెత్తను ఏరివేయడం, పిచ్చి మొక్కల తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయడం తదితరాలలో కలెక్టర్ స్వయంగా పాల్గొని చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలను తొలగించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ మొక్కలు నాటి, పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్థానికుల ఇళ్ల వద్దకు వెళ్లి విడివిడిగా తడి, పొడి చెత్తలను అందజేయడం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, దేశ, రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొనాలని దేశ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు హిందూపురం పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం మన అందరం కూడా అంటే కేవలం అధికారులు మాత్రమే కాకుండా, ఇక్కడ ఉన్నటువంటి ప్రతి పౌరుడు, ప్రతి మహిళ అందరూ కూడా భాగస్వామ్యులు అయితేనే చుట్టుపక్కల ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోలేమని పేర్కొన్నారు.హిందూపురం పట్టణంలో తెలుగు యువత, ఇక్కడ ఉన్న వాకర్స్ క్లబ్, ఇక్కడి స్వచ్ఛంద సంస్థలు అందరూ కూడా ఇప్పటికే స్వచ్ఛ హిందూపురం కార్యక్రమాన్ని అమలు చేస్తుండడం అభినందనీయమన్నారు. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.స్వచ్ఛ హిందూపురం కోసం దీన్ని ఇలాగే కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములై రాష్ట్రం, దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" లో ఒకరోజు అందరూ కలిసికట్టుగా ఒక గంట పాటు శ్రమదానం చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛతాహి వారోత్సవాల్లో మొదటి రోజు నుంచి కూడా ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వాకర్ అసోసియేషన్, మహిళలును భాగస్వాములుగా చేసుకుంటూ పెద్ద ఎత్తున పట్టణంలో అన్ని వార్డులు కూడా పరిశుభ్రత కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రతలో బాగా కృషిచేసిన 8 మంది మున్సిపల్ శానిటేషన్ కార్మికులను మెమెంటోలతో కలెక్టరు, మున్సిపల్ చైర్మన్ సత్కరించారు. కాగా హిందూపురం పట్టణంలోని సప్పల్లమ్మ వీధి సుగూరులో పీఎం సూర్య ఘర్ సబ్సిడీ పథకం ద్వారా లబ్ధిదారు జి. నర్మద ఇంటిపై 3.24 కిలోవాట్లతో ఏర్పాటు చేసుకున్న రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ను కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ప్రారంభించారు. మ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వాకర్స్ అసోసియేషన్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ఆర్డీటీ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

### ఆర్డిటి పరిరక్షణ పోరాటాలకు అఖిలపక్షం మద్దతు


ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఆర్డిటి పరిరక్షణకై ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు జరిగిన ఆర్డిటి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డాక్టర్ ఆదిశేషులు,సాకే వినయ్ అధ్యక్షతన జరిగిన సమావేశం విజయవంతం అయింది.ఈ సందర్భంగా ఆర్ డి టి పరిరక్షణ కమిటీ ఉద్యమ కార్యాచరణకు ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఈ అఖిలపక్ష సమావేశానికి బిజెపి మినహాయించి, అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,ఉద్యోగ,కార్మిక సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి యువజన సంఘాలు ఆర్డిటి క్లస్టర్లు హాజరై ఆర్డిటి సంస్థను రక్షించుకోవడం కోసం కేంద్ర కార్యాలయాల ముట్టడి,రైలు రోకో,జాతీయ రహదారుల దిగ్బంధం,జిల్లా బంద్,కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణకు ముక్తకంఠంతో సంపూర్ణ మద్దతు తెలియజేశారు.
ఉమ్మడి అనంతపురం జిల్లాలో దశాబ్దాలుగా విద్య, వైద్యం, వికలాంగుల సహాయం,మహిళా సాధికారత,రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో ప్రజాసేవలు అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు ఆగిపోకూడదన్న సంకల్పం.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ చేయకపోవడం వల్ల ఆర్డీటీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వేలాది పేదల జీవనోపాధిపై పడే ప్రభావం గురించి సమావేశంలో తీవ్ర ఆందోళన సమావేశంలో వ్యక్తం చేశారు.గత కొన్ని నెలలుగా ప్రజలు అనేక ఉద్యమాలు, ర్యాలీలు, నిరసనలు,వినతి పత్రాలు సమర్పించినా కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.కీలక నిర్ణయాలు ఉమ్మడి జిల్లా సేవ్ ఆర్డీటీ అఖిలపక్ష కమిటీకి అనుబంధంగా ధర్మవరం నియోజకవర్గ కమిటీను ఏర్పాటు చేశారు.ఈ కమిటీ ద్వారా వ్యూహాత్మక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.ఈ నెల 29వ తేదీన కేంద్ర కార్యాలయాలు%-%పోస్ట్ ఆఫీస్,బీఎస్ఎన్ఎల్ కార్యాలయాల వద్ద ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేసి, పోరాటాన్ని మరింత బలంగా కొనసాగించనున్నట్లు తెలియజేశారు . కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ఉద్యమాన్ని ప్రజల ఆత్మీయ సహకారంతో ఆర్డీటీ సేవలను కాపాడుకునే దిశగా ఈ అఖిలపక్ష ఉద్యమం ముందుకు సాగుతుందని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. మొత్తం మీద రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం అయ్యింది.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది:హరీష్ బాబు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు,గురువారం ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పార్కులో స్వచ్ఛత హీ 2025 సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా పాల్గొని చెత్తను సేకరించి,ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సరైన రీతిలో నిర్వహిస్తే అనారోగ్య సమస్యలు తగ్గుతాయి.శుభ్రత ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు,సమాజానికి చేయాల్సిన ముఖ్యమైన సేవ కూడా అని అన్నారు.హరీష్ బాబు పిలుపు మేరకు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్కులో స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొని చెత్త సేకరణ, మొక్కల సంరక్షణ పనులు నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాధాన్యం, వ్యాధుల నివారణలో శుభ్రత పాత్ర గురించి వివరణాత్మకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్

### -చెత్త రీసైక్లింగ్ పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి సంబంధించి మోతుకపల్లి డంప్ యార్డును గురువారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోజువారీ చెత్త ఎంత ఉత్పత్తి అవుతుందని చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక రోజుకు 73 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత 45 సంవత్సరాలుగా అక్కడ చెత్తను డంప్ చేస్తున్నట్లు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2 నాటికి మొత్తం డంపింగ్ యార్డ్ లను శుభ్రం చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆ విధంగా హిందూపురం లో కూడా డంప్ యార్డు త్వరితగతిన శుభ్రం చేసుకోవాలని సూచించిన కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. చెత్తను శుభ్రం చేయడంలో భాగంగా ఒక మెట్రిక్ టన్ను కు ఎంత ఛార్జ్ చేస్తున్నారని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే కొత్త డంప్ యార్డ్స్ ఏర్పాటుకు వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు ఆదేశించారు.అనంతరం వివిధ అంశాలలో మున్సిపల్ కమిషనర్ కు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుల వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పేదలకు వరం

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



స్మార్ట్ రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి 22 వ వార్డు సాయి నగర్,30 వ వార్డు దుర్గా నగర్,36 వ వార్డు కొత్తపేటలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్మని ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించడానికి ఉపయోగపడతాయని అదేవిధంగా ఆధునిక సాంకేతికత వినియోగంతో అవినీతి, మధ్యవర్తిత్వం తగ్గిపోతుందని ప్రతి అర్హులైన కుటుంబానికి నేరుగా ప్రయోజనం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. అదేవిధంగా'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గి,విద్య,ఉద్యోగ, వ్యాపార రంగాలలో మరింత ముందుకు సాగేందుకు దోహదపడుతుందని అలాగే 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల పట్ల గౌరవ భావన పెంపొందించడమే కాకుండా,కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తోందని వివరించారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

### –మున్సిపల్ కార్యాలయంలో సిపిఐ నిరసన


ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, దోమల నుంచి ప్రజలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గురువారం పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ తాలుకా కార్యదర్శి వినోద్ కుమార్, మహిళా సమైఖ్య జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షురాలు సబీరా మాట్లాడుతూ, పట్టణంలోని సీపీఐ కాలనీలో ప్రభుత్వ బాలికల వసతి గృహాలు, పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఉన్నాయని, అయితే ఈ ప్రాంతంలో పట్టణంలోని చెత్తాచెదారం, మాంసం వ్యర్థాలను తీసుకువచ్చి ఇక్కడ పడేస్తున్నారన్నారు. దీంతో ఇక్కడ దోమల బెడద, కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. ఈ కారణంగా విద్యార్థులు తరుచూ అనారోగ్యం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాటు వృద్ధులు, మహిళలు విష జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేసేవారే లేరని మండిపడ్డారు. దీనిపై ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకుని, ప్రజలను అనారోగ్యాల బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య నాయకులు బీబీ అయిషా, సల్మా, షబానా, షాహీరా, శాంతమ్మ, సీపీఐ నాయకులు సమీవుల్లా, అన్సర్, నౌషాద్, ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఫార్మసిస్టు ఆరోగ్య సంరక్షణ సేవలను, ముఖ్యంగా ప్రజలకు ఔషధాల లభ్యతను అందించడంలో వారి పాత్ర చాలా గొప్పదని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అనిల్, కోశాధికారి రాజేష్, కార్యవర్గ సభ్యులు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శుక్రవారం , 26 సెప్టెంబర్, 2025

## వాసవి మాతను దర్శించుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బంగారు అంగళ్ల వీధిలో కొలువై ఉన్న వాసవి మాతను గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగాఅమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహిస్తున్న దసరా మహోత్సవంలో భాగంగా 4 వ రోజు ఆర్య వైశ్య సంఘం పిలుపుమేరకు వారు హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకలశంతో స్వాగత కార్యక్రమం అనంతరం వారందరికీ ఆర్యవైశ్య సంఘం వారు అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజే శారు. అంతకు ముందుగా వారిని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు దుశ్శాలు వాలతో,పూలహారాలతో వారిని సన్మానించారు.పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్ర మౌళి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్యలు పాల్గొన్నారు.

## ఇస్తిమా సభలకు ప్రజల భాగస్వామ్యం తో జయప్రదం చేయండి

**జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్**



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలంలోని చెరువు కట్ట, మలకాటపల్లి క్రాస్ వద్ద ఉన్న జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసాలో ఈ నెల 28, 29 తేదీలలో ఘనంగా ఇస్తిమా సభలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ వారి క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు ఆదివారం సాయంత్రం నుండి సోమవారం మధ్యాహ్నం వరకు ఈ ఇస్తిమా సభలు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ మతపెద్దలు, బహుళ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు ఇస్తిమా యొక్క ప్రధాన ఉద్దేశం గురించి మాట్లాడిన వారు, "ప్రతి వ్యక్తి ఐదు సార్లు నమాజ్ చేయడం, పేదల్ని ఆదరించడం, అనాథలకు అండగా నిలవడం, కులమతాలతో సంబంధం లేకుండా మానవత్వ పరంగా జీవించడం" అని స్పష్టం చేశారు.ఈ ఉద్ఘాత్మక కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## కాత్యాయనీ దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మాలే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రులఉత్సవాలు గురువారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పులివెందులలో భక్తున్ని ఆవహించిన శ్రీ అంకాలమ్మ తల్లి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పార్నపల్లి రోడ్డు సమీపంలో వెలసిన శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం లో బుధవారం రాత్రి ఒక అద్భుతం జరిగింది. ఇక్కడ కొలువైన అమ్మ వారిని దర్శించు కోవడానికి పుట్టపర్తి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన గణేష్ నాయక్ తన స్నేహితులైన ఆదిత్య, అరవింద్ లతో బుధవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో పులివెం దులలోని శ్రీ అంకాలమ్మ దేవస్థానానికి వచ్చారు. గణేష్ నాయక్ అమ్మవారి ఆలయం లోకి ప్రవేశించి దర్శించుకుంటున్న సమయంలో అమ్మవారు ఆయనకు పూనారు. ఈ సందర్భంగా దాదాపుగా ఒకటిన్నర నిమిషం పాటు అమ్మవారిని చూస్తూ ఆయన ఊగిపోయారు. ఆయన స్నేహితులు అతనిని పడిపోకుండా పట్టుకున్నారు. అక్కడే ఉన్న ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, ఈవో వెంకటరమణ, బలిజ సంఘం నేత కడియాల లక్ష్మీనారాయణ దృశ్యాన్ని చూసి ఆలయ ప్రధాన అర్చకులు రాళ్ల సురేష్ బాబు దృష్టికి తీసుకువ చ్చారు. అర్చకులు హారతి ఇచ్చి నుదుటన బొట్టు పెట్టడంతో అప్పటికి గణేష్ శాంతించారు. కాగా ముదిగుబ్బ కు చెందిన గణేష్ నాయక్ పులివెందు లలోని భాకరాపురంలో గల దినేష్ హాస్పిటల్ నందు రేడియాలజిస్ట్ గా పని చేస్తున్నారు.

## శ్రీ వాసవి మాత గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దివ్యరూపం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్టలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రు ఉత్సవాలలో భాగంగా గురువారం నాలుగవ రోజు అమ్మవారు భక్తులకు "శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో'' దర్శనమిస్తున్నారు భక్తులు అమ్మవారి దివ్యరూపాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. మంగళవాయిద్యాల నడుమ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం దీపాల వెలుగులో మెరిసిపోతుండగా, భక్తులు పారిశుద్ధ్యంతో మరియు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలలో పాల్గొన్నారు రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం, దశహారతులు అనంతరం మంగళహారతి ఘనంగా నిర్వహించబడనుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## భోజన కార్మికుల సమస్యలపై పాలక ప్రభుత్వాలకు పట్టవా ?? ఏఐటియుసి సూటి ప్రశ్న

ప్రజాభూమి పోరుమామిళ్ల



23సంవత్సరాల నుండి చాలీచాలని మెస్ చార్జీలతో పోరాటాల ద్వారా మిస్ రేట్లు పెంచుకుంటూ భోజన కార్మికుల కుటుంబాలు నోట్లోకి నాలుగు మెతుకులు వెళ్తాయన్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్లో పేరుతో భోజన కార్మికులను ఇబ్బంది పెట్టవద్దని ఏఐటియుసి మధ్యాహ్న భోజనం జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్ బాషా విలేకరుల సమావేశంలో పాలక ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాషా, మోహన్, రేణుకమ్మ, రాజి, లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు మహిళలకు మధ్యాహ్న భోజనం పిల్లలకు వండి పెట్టడం ఒక వరం లాంటిది అని స్వయం సహాయక సంఘాల ద్వారా మీరు. మహిళలను వంట ఏజెంట్లుగా నియమించి గురువారం సెంట్రల్ కిచెన్, స్మార్ట్ కిచెన్ ల పేరుతో కాంట్రాక్టర్లు స్వలాభం కోసం ఈ విధంగా 23 సంవత్సరాల నుండి పనిచేసిన కార్మికులకు కడుపు కొట్టి, కాంట్రాక్టర్ల స్వభావం కోసం మీరుఈ పని చేయడం తగదు అన్నారు అలాగే కార్మికులకు కనీస వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్ ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని, చట్ట భద్రత ఇవ్వాలని, ఒకపక్క అడుగుతూ ఉంటే మరొక పక్క సెంట్రల్ కిచెన్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేసే విధంగా ఆలోచిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు అన్నారు భోజన కార్మికులు ఉచితంగా మూడు సంవత్సరాలు పని చేసి అనంతరం గౌరవ వేతనం 500 రూపాయలు నుండి 3000 రూపాయల వరకు పోరాటల ద్వారా సాధించుకుంటే, ఇప్పుడు కాంట్రాక్టర్లు కు భోజన కార్మికులపై కన్నుబడి అధిక సంఖ్యలో పేద విద్యార్థి పిల్లల కడుపు కొట్టి డబ్బులు సంపాదించుకోవాలన్నా దురాశతో సెంట్రల్ కిచెన్ పెడితే వాటికి మీరు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని ఏఐటీయూసీగా తమరి విన్నవించుకోవడం జరుగుతుంది వెంటనే కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి స్మార్ట్ కిచెన్ ల ఆలోచనలు విరమించుకొని కార్మికులకు న్యాయం చేయాలని, లేకపోతే సెంట్రల్ కిచెన్, స్మార్ట్ కిచెన్లో లలో, ప్రతి కార్మికులను, ఆయాలుగా, చదువు ఆధారంగా వారిని, పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము అలాగే 27 వ తేదీ శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో కడపలో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సమావేశం కి పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల సమితిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పరిశీలించిన బాబా ఫక్రుద్దీన్

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ గురువారం పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను ఆయన తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి వారికి తెలిపారు. అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇచ్చారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని , జిల్లా న్యాయ సేవ అధికా ర సంస్థ కడపను సంప్రదించవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెం ట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలుఖైదీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నిటిలో ఉత్తమమైన శక్తిని కలిగి ఉండాలి

### - ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె



విధ్యార్థులు అన్నిటిలో ఉత్తమమైన శక్తిని కలిగి ఉండాలని, అప్పుడే అనుకున్న విజయాన్ని సాధించవచ్చని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. గురువారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 లో భాగంగా విద్యార్థులు అభివృద్ధి చేసిన వివిధ విభాగాల అప్లికేషన్లు ప్రదర్శించారు. దాదాపు 106 టీమ్ లు ప్రదర్శనలు చేయగా.. దీంట్లో 50 ఉత్తమ టీమ్ లుగా ఎంపిక చేశారు. ఎంపికైన టీమ్ లు జాతీయ స్థాయికి పంపనున్నారు. విధ్యార్థుల్లోని ఆవిష్కరణాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన శక్తి ఇటువంటి కార్యక్రమాల ద్వారా బహిర్గతం అవుతుందని, జాతీయ స్థాయిలో ఆర్జీయూకేటీ ప్రతిష్టను మరింత పెంచుతుందని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఎస్పిఓసీ కోఆర్డినేటర్ ఉదయశ్రీ లు వెల్లడించారు.

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినతుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, అధికారులు డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ డిటి సుధీర్, ఆర్ ఐ షేక్షావలి కూటమి నాయకులు హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం అమర్, ఎర్రగుడి పల్లె డీలర్లు అంబక పల్లె మునయ్య, శీను లతో కలిసి గురువారం ఎర్రగుడి పల్లె ప్రభుత్వ పాఠశాల వద్ద లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేద ప్రజలకు నాణ్యత కలిగిన రేషన్ సరఫరా పొందేందుకు, అక్రమాలు, అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయి అన్నారు. అనంతరం మహబూబ్ బాషా మాట్లాడుతూ ఏటీఎంకార్డు సైజులో, క్యూఆర్ కోడ్‌తో తయారైన ఈ స్మార్ట్ కార్డులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా పని చేస్తాయి అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన లో పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఇలాంటి శ్రేయస్కరమైన కార్యక్రమాలు కొనసాగుతాయి అని తెలిపారు.ప్రతి లబ్ధిదారునికి కుటుంబ సభ్యుల వివరాలు సహా పూర్తిస్థాయిలో కార్డులు ఇవ్వడం జరిగింది అన్నారు.గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నిర్ధారణతో, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు నమ్మకాన్ని చూరగొని ప్రజారంజ కమైన పాలన కొనసాగిస్తుందన్నారు. గతంలో రేషన్ కార్డులపై జగన్మోహన్ రెడ్డి బొమ్మ ఉండేదని ఇప్పుడు అలా లేకుండా లబ్ధిదారుని ఫోటోనే ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థికి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే టిడిపి కార్యాలయం వద్దకు వచ్చి పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవికి తెలియజేయాలన్నారు. రెండు నెలల కిందట పైపులైన్ సమస్య ఉంటే బీటెక్ రవి దృష్టికి తీసుకువస్తే వెంటనే అధికారులకు చెప్పి అని పూర్తి చేయించడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాలుగా రోడ్లన్నీ పెండింగ్లో ఉన్నా యన్నారు.ఈ సమస్యలన్నీ కూటమి ప్రభుత్వంలో నెరవేరుతాయిఅన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామాలయాన్ని దర్శించిన శ్రీశైలం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని గురువారం ఉదయం 11 గంటలకు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు గారు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు ఆలయ అధికారులు చైర్మన్‌ను ఆలయ మర్యాదలతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం రమేష్ నాయుడు గారు మాట్లాడుతూ, తనకు ఈ గౌరవాన్నిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ గారికి, నారా లోకేష్ గారికి, బీజేపీ జాతీయ నాయకుడు శ్రీ సత్యకుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అంతేగాక, భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ, సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, స్వామివారి సేవలో విశేషంగా తలమునకలవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు అభివృద్ధి సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు భానుప్రకాశ్ రాజు, మాజీ మండల అధ్యక్షులు బాలరాజు, శివరాజు గురూజీ, వర్మ, రామయ్య, జెకె నాగరాజు, పి. పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవ లో దీన్ దయాల్ పాత్ర అనితరమైంది

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



బిజేపి సిద్ధాంత కర్త జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలు అనితరమైనవి అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ అన్నారు. దీనదయాల్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం సింద్ధాంతాలను రచించి దేశానికి ఎనలేని సేవలు చేసిన మహనీయుడు అని అన్నారు. బీజేపీ పార్టీకి అంత్యోదయ ను అందించారని తెలిపారు. అంత్యోదయ అంటే సమాజం లోని చిట్ట చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందాలన్నదే అంత్యోదయ లక్ష్యం అని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ అంత్యోదయను స్ఫూర్తిగా తీసుకుని సూపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ లో భాగంగా జిఎస్టీ లో సంస్కరణలు చేసి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్, ఎర్రబోయిన రవికుమార్, మునగల రాము, చరణ్ పాల్గొన్నారు.

## హైస్కూల్లను ప్లస్ గానే కొనసాగించాలి

### - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తికి విన్నపం

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలోని 294 హైస్కూల్లను యధావిధిగా ప్లస్ పాఠశాలలుగానే కొనసాగించాలని, అందుకు కృషి చేయాలని పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తిని, పిజీటీ అసోసియేషన్ కడప జిల్లా కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు విన్నవించారు. ఆ మేరకు ఎమ్మెల్సీని కలిసి ఆయా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈ విషయంపై సానుకూలంగా ఉన్నామని, సంబంధిత ఫైల్ ని ఎడ్యుకేషన్ సెక్రటరీ పెట్టినట్లు తెలిపారు. అలాగే శాసన మండలి సమావేశాల్లో కూడా ఈ అంశాలపై ప్రస్తావిస్తామన్నారు. వీటితో పాటు ఆయా ప్రతిపాదనలు, ఖాళీ గా ఉన్న పోస్టుల భర్తీని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి

### స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ చేసిన జడ్పిటిసి లతా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని జెడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నల్ల పురెడ్డిపల్లె గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లతారెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, త్వరితగతిన రేషన్ సరు కులు పొందే అవకాశం కలుగుతుందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంద న్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక కార్య క్రమాలను చేపట్టి ప్రజలందరికీ అండగా ఉంటుంద న్నారు.ఈ సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన అధికారులకు,ప్రజలకు ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ,నంద్యాల జయరామిరెడ్డి ,యోగానంద రెడ్డి బాబు రెడ్డి,పుష్పగిరి స్కూల్ చైర్మన్ ఓబుళ రెడ్డి,మస్తాన్,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఆనందం

- శ్రమాధానం ద్వారా పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం
- ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రత పై బాధ్యత కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్
- వ్యర్థాలను చెత్త బుట్టలోనే పడవేయండి : నగర మేయర్
- సచివాలయ సెక్రెటరీలు ఎన్ జి ఓ లతో సమన్వయం చేసుకుని ప్రజల భాగస్వామ్యంతో సానిటేషన్ డ్రైవ్
- పారిశుద్ధ్య నిర్వహణ అందరి బాధ్యతగా ప్రజలు గుర్తుంచుకోవాలి :నగరపాలక సంస్థ కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆనందమని, ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రత పై బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు పట్టణం లోని గంగినేని చేరువు వద్ద స్వచ్ఛతహి సేవ 2025లో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ నగర మేయర్ అముద, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాల్గొన్న వారి చే స్వచ్ఛతహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 10 రోజుల పాటు శ్రమధానం కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండగలమని, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చిత్తూరు జిల్లాలో సుమారు 2 వేల మంది కి పైగా పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని, వారి విధులు ఉదయం 4.30 గం.ల నుండి ఉ.10 గం.ల వరకు పని చేస్తున్నారన్నారు. నగరంలో ప్రతి రోజూ ఏర్పడే చెత్తలో సుమారు 50 శాతం బాధ్యత లేకుండా ప్రజలు పడవేసినవే ఉంటాయన్నారు. పార్కులు, బస్ స్టాండ్, మార్కెట్ లు, పుర వీధుల లో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్ లు, బిస్కట్ మరియు చాక్లెట్ కవర్ లు, ఇలా చెత్తను భాధ్యత లేకుండా పడేస్తున్నారని, దీని కారణంగా పారిశుధ్య కార్మికులు ప్రతి రోజూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, పని భారం పెరుగుతుందన్నారు. నాగరికులుగా సమాజంలో పారిశుద్ధ్యంపై ప్రజలు కొంచం దృష్టి పెట్టి చెత్త బుట్టలను వాడడం ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు సహాయంగా ఉంటుందన్నారు. విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండి, వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలయాలు, మసీదులు, చర్చి ల వద్ద మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించిందన్నారు. దీనితో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల వద్ద పచ్చదనం పెంపు, పారిశుద్ధ్యం నిర్వహించాలని ఆదేశించిందన్నారు. చిత్తూరు పట్టణంలో సుమారు 1.75 లక్షల మంది ప్రజానీకం ఉన్నారని, వీరు ప్రతి నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా కాలనీలు, వీధులలో మొక్కలను నాటాలని కోరారు. మొక్కలు నాటాడడం ద్వారా పచ్చదనం పెరుగుతుందని, వాతావరణం చల్లబడుతుందని, ఆరోగ్యమైన వాతావరణం ఉంటుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తున్నారన్నారు. కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారన్నారు. నగర పాలక మేయర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చందబాబు నాయుడుల సూచనలతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. నగరంలో పారిశుద్ధ్య కార్మికులకు పని భారం పెరిగిపోయిందని, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా చెత్తబుట్టలో పడవేయాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మాస్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సచివాలయ సెక్రెటరీలు ఎన్‌జిఓలతో సమన్వయం చేసుకుని ప్రజల భాగస్వామ్యంతో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అందరి బాధ్యతగా ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాలు, చర్చిలు, మసీదుల వద్ద కూడా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనవసరమైన వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, వ్యర్థాల నుండి సంపద సృష్టి చేయడం ద్వారా మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ సాధ్యమవుతుందన్నారు.

# పులికాట్ పరిసరాల్లో 10 వేల తాటిచెట్ల పెంపకం

## -శ్రీసిటీ-కోబెల్కో ఇండియా 15వ వార్షికోత్సవంలో శ్రీకారం







ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు: జపాన్ కు చెందిన కొబెల్కో గ్రూప్ అనుబంధ సంస్థలు కొబె స్టీల్ 120 వ వార్షికోత్సవం మరియు కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీసిటీ ప్లాంట్ 15వ వార్షికోత్సవాన్ని గురువారం తమ శ్రీసిటీ పరిశ్రమ ఆవరణలో వేడుకగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకహాషి, కాన్సుల్ నవోకో యుజావా, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కోబెల్కో ఆగ్నేయాసియా మేనేజింగ్ డైరెక్టర్ కసమోరి, కేసిఈఐ మేనేజింగ్ డైరెక్టర్, సిఈఓ హయామా, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేసిఈఐ ఆర్డే ఫౌండేషన్‌తో కలిసి పెద్ద ఎత్తున చెట్ల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా శ్రీసిటీ మరియు పులికాట్ సరస్సు పరిసరాల్లో 10,000 తాటి మొక్కలను నాటడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వార్షికోత్సవం సందర్భంగా కోబెల్కో ప్రాంగణంలో పలువురు ప్రముఖులు మొక్కలు నాటడంతో దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ చొరవ సుస్థిరత, జీవవైవిధ్యం, పర్యావరణం పట్ల కోబెల్కో సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో కోబెల్కో బృందం సాధించిన విజయాలను అభినందిస్తూ ముఖ్య అతిథి మునియో తకహషి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వృద్ధి, పర్యావరణ నిర్వహణపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్న కంపెనీ ప్రగతి ప్రయాణాన్ని ఆయన ప్రశంసించారు. కొబెల్కో ప్రగతిలో ఇదో మైలురాయిగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభివర్ణించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన కంపెనీ సిఎస్సార్ చొరవను, దాని పర్యావరణ దృష్టిని ప్రశంసించారు. శ్రీసిటీలో కేవలం పరిశ్రమలే కాదు, పర్యావరణ వ్యవస్థలను నిర్మిస్తామని ఉద్ఘాటించారు. చెట్ల పెంపకంపై స్పందిస్తూ, మన నిత్య జీవితంలో తాటి చెట్లకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఇది ఆంధ్రుల పాలిట కల్పవృక్షంగా వ్యాఖ్యానించారు. కొబెల్కో మొక్కల నాటే కార్యక్రమం 10 వేల నుంచి లక్షకు విస్తరించేలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీసిటీలో ఇతర జపనీస్ సంస్థలు కొబెల్కో స్ఫూర్తితో ఈ తరహా పర్యావరణహిత సిఎస్సార్ చర్యలకు చొరవ చూపాలని కోరారు. కోబెల్కో ఆగ్నేయాసియా మేనేజింగ్ డైరెక్టర్ కసమోరి మాట్లాడుతూ కొబెల్కో సంస్థకు సంబంధించి 2025 ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ప్లాంటేషన్ చొరవను కొనియాడుతూ, ఇది ప్రపంచ సహకారం మరియు భాగస్వామ్య బాధ్యతకు సూచికగా నిలుస్తుందన్నారు. పర్యావరణ కోణంలో తాటి చెట్టు అత్యంత కీలకమైన వృక్ష సంపదగా ఆర్డే ఫౌండేషన్ ట్రస్ట్ జేవియర్ బెనెడిక్ పేర్కొన్నారు. ప్రత్యేకించి వర్షాలు, ఈశాన్య ఋతుపవనాలపై ఇది విశేష సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. దేశీయ సంపదైన ఈ మొక్కలను నాటేందుకు అందురూ ముందుకు రావాలని సూచించారు. సిఎస్ఆర్ భాగస్వామిగా తనకు ఈ మొక్కలు పెంచేందుకు అవకాశం కల్పించిన కొబెల్కో సంస్థకు, శ్రీసిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

- మండల మహిళా సమైక్య సర్వసభలో ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్
- మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఇన్న

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా గ్రామీణ అభివృద్ధి సంస్థ పని చేయాలనీ వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ కోరారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల మహిళా సమైక్య సర్వసభను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం డాంగే యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి వివో లాభాల బాటలో నడిచేటట్టు వివో లీడర్లు శ్రద్ధ చూపాలన్నారు. దీంతోపాటు మహిళా సంఘాల సభ్యులకు చిరువ్యాపారాలు, శ్రీనిధి ద్వారా గేదెల లోన్లు మంజూరు చేస్తున్నామన్నారు. కోళ్లు పెంపకం కూడా చేసుకోవాలని ఆయన సూచించారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణం తీసుకుని చనిపోయిన సభ్యురాలి కుటుంబాలకు బీమా వర్తిస్తుందన్నారు. ప్రస్తుతం మండల మహిళా సమైక్య 2024-25 ఆర్థిక సంవత్సరానికి 10లక్షల, 16వేల రూపాయల ఆదాయంతో కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. మండల మహిళా సమైక్య నుంచి ఒక కోటి 85 లక్షల రూపాయలకు ఆయా గ్రామ సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రుణాలు తీసుకుంటున్న స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధిలో పెట్టుబడులు పెట్టి ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్వాక్రా సభ్యుల అవసరాలను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత గ్రామ సమైక్య లీడర్లపై ఉందన్నారు. దీంతోపాటు ప్రతి వివో సమావేశాల్లో ముఖ గుర్తింపు హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయడానికి ఈనారి సిబ్బంది నియమించుకోవాలన్నారు. తదనంతరం వివో లీడర్లు మండల మహిళా సమైక్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వెలుగు కోఆర్డినేటర్లు శివకుమార్, పుల్లయ్య,మంగయ్య,అకౌంటెంట్ కాంచన,మాజీ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటేశ్వరి,మాజీ కోశాధికారి మంజుల,వివో సంఘం లీడర్లు తదితరులు పాల్గొన్నారు. మండల మహిళా సమైక్య అధ్యక్షులుగా సత్యవేడు పట్టణానికి చెందిన ఇన్న ఎన్నికయ్యారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశంలో వివో సంఘం లీడర్లు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా అల్లప్పగుంట గ్రామానికి చెందిన నందిని, కోశాధికారిగా కొత్తమారికుప్పం గ్రామానికి చెందిన గోమతి,ఉపాధ్యక్షులుగా మధనంబేడు గ్రామానికి చెందిన సాయి మహేశ్వరి,ఉపకార్యదర్శిగా పేరడం గ్రామానికి చెందిన చిత్ర ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో ఏడుగురిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.





# గాలికుంటువ్యాధి నిరోధక టీకాతో పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని నివారించుకోవచ్చు

## - టీకా కార్యక్రమంలో చిట్టమూరు వెటర్నరీ డాక్టర్ సురేంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి - చిట్టమూరు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించుకోవచ్చునని తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం, చిట్టమూరు వెటర్నరీ డాక్టర్ సురేంద్ర చెప్పారు. గురువారం స్థానిక పశుసంవర్ధక శాఖ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన పలు పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ పశువులు తీవ్రమైన జ్వరం,నోటి నుంచి చొంగ, నోరు కాలీ గిట్టలు మధ్య పుండ్లు, వంటివి రావడం గాలికుంటు వ్యాధి లక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. దీన్ని పూర్తి నిర్మూలన కోసమే జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం అమలు జరుగుతున్నట్టు ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రధానంగా నాలుగు నెలలు దాటిన ప్రతి పసువుకు తప్పనిసరిగా టీకాలు వేయాలన్నారు. తద్వారా వ్యాధి సోకిన మగ పశువుల్లో కూడా తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టవచ్చును అన్నారు. దీంతో పాటు దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యకరంగా ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కాగా తొలి రోజు బుధవారం 380 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.మండలంలో 10,000 పశువులకు 3569 బర్రెలకు టీకాలు వేయాల్సి ఉన్నట్టు పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి దేవి అమ్మగా శ్రీ దుర్గా అమ్మవారి దర్శనం



ప్రజాభూమిప్రతినిధి - రామచంద్రపురం దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామచంద్రపురం మండలం సురవారి పల్లి గ్రామంలో వెలిసి ఉన్న సురభి గో సంరక్షణ క్షేత్రంలో ఏకవీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దేవి దసరా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. నాలుగవ రోజు శ్రీ దుర్గా అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రి అమ్మ అలంకరణలో భక్తులకు వేదాల మూలం జ్ఞానం ప్రసాదించి జ్ఞానప్రదాతగా అమ్మవారు పూజల అందుకున్నారు. గోక్షేత్రంలోభక్తులు గాయత్రి మంత్రం, అమ్మవారి స్తోత్రం, భజనలు, దుని పూజ, గో పూజ చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి మహా హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులందరికీ నిరంతరం అన్నదాన వితరణ ఫౌండేషన్ నిర్వాహకులు చేశారు. మండలంలోని ప్రజలు పరిసర ప్రాంతాల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయంత్రం భజన కార్యక్రమాలతో భక్తులను అలరించారు.

# నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు ఎన్.ఎల్.ఎన్. కిరణ్ కుమార్ కి పి.హెచ్.డి పట్టా ప్రదానం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్ తిరుపతి జిల్లా గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నున్నా లక్ష్మీ నరసింహ కిరణ్ కుమార్ కి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి, సివిల్ ఇంజనీరింగ్ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పి. హెచ్.డి బై రీసెర్చ్ పట్టా పొందారనీ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.రవి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ఎల్. ఎన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..తన థీసిస్ యొక్క శీర్షిక స్ట్రెంగ్త్ అండ్ డ్యూరబిలిటీ అఫ్ ఫ్లయాష్ బేస్డ్ సెల్ఫ్ కంపాక్టింగ్ జిఓ పాలిమర్ కాంక్రీట్ విత్ ది అడిషన్ అఫ్ నానోసిలికా అని తెలియజేశారు. తాను పరిశోధన చేసి థీసిస్ సమర్పించినందుకు గాను పి. హెచ్.డి పట్టాని ప్రదానం చేశారని తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా ఫ్లైయాష్ ఆధారిత జియోపాలిమర్ కాంక్రీట్ అనేది సాంప్రదాయ పోర్ట్లాండ్ సిమెంట్‌కు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయబడిన పర్యావరణ హితమైన కాంక్రీట్. దీని తయారీలో ఫ్లైయాష్ ఒక పారిశ్రామిక వ్యర్థం ప్రధాన బైండింగ్ మెటీరియల్‌గా ఉపయోగించబడుతుంది. దీనిలో సెల్ఫ్ కాంపాక్టింగ్ లక్షణాలు కలిపినప్పుడు అది ఆటోమేటిక్ గా తనకు తానే కాంపాక్ట్ అవుతుంది. అంటే శ్రమ అవసరం లేకుండా కూర్చిపోతుందని తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన కళాశాల యాజమాన్యానికి అధ్యాపకులకు కుటుంబ సభ్యులకు మరియు ప్రత్యేకంగా గైడ్ అయినటువంటి ప్రొఫెసర్ ఐ.వి.రమణా రెడ్డికి కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వి.రవి ప్రసాద్ మాట్లాడుతూ..నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, గూడూరు అధ్యాపకులకు పరిశోధన చేయటంలో సహాయ సహకారాలు అందించటమే కాకుండా సాధ్యమయినంత వరకు అన్ని వనరులు అందిస్తామని తెలిపారు. డాక్టర్ నున్నా లక్ష్మీ నరసింహ కిరణ్ కుమార్ కి డాక్టరేట్ ప్రకటించడం పట్ల మేనేజింగ్ సెక్రటరీ వై.వినయ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ దత్తాత్రేయశర్మ, డీన్ డాక్టర్.కె. విశ్వక్సేన రెడ్డి, డాక్టర్ వి.రవి ప్రసాద్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు...

# శ్రీ భువనేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు కటాక్షం



ప్రజాభూమిప్రతినిధి - రామచంద్రపురం రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు గురువారం శ్రీదశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, నాల్గవ రోజు కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీభువనేశ్వరి దేవి కి విశేష పంచామృత అభిషేకం, హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ భువనేశ్వరి దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు.

# ప్రజల అభివృద్ధి కోసమే అధికారం

- బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉంటా: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- 9 మందికి రూ.5.11 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి- సత్యవేడు:

ప్రజల అభివృద్ధి కోసమే ప్రజాప్రతినిధులకు అధికారం ఉండేది అని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. గురువారం నారాయణవనంలో వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు రూ.5. 11 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉండడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. బాదితులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రభుత్వ సాయం కోసం తనను ఆశ్రయించారన్నారు. పిచ్చాటూరు మండలం వెంగలత్తూరుకు చెందిన ఎన్.హరీష్ బాబుకు రూ.32,897లు, గోవర్ధనగిరికి చెందిన ఎ.వం



లక్ష్మికి రూ.52,284లు, వరదయ్య పాలెం కు చెందిన రెడ్డి మాధవికి రూ.83,000లు, డి.నాగభూషణమ్మ కు రూ.1,52,187లు, నాగలాపురం మండలంలోని వేభాక్కం కు చెందిన బి.మురళికి రూ.31,395లు, నాగలాపురం కు చెందిన జి.మనోహరన్ కు రూ.27,348లు, నారాయణవనం కు చెందిన ఎన్.జానిమకు రూ.11,441లు, భీముని చెరువుకు చెందిన డి.గణపతికి రూ.37,205లు, తుంబూరు కు చెందిన ఎన్.రాజన్ కు రూ.83,362లు, మొత్తం 9 మంది బాధితులకు రూ.5,11, 119లు చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగినదన్నారు. వెంటనే స్పందించి బాదితుల ఆసుపత్రి ఖర్చులకు సంబందించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశామన్నారు. తక్షణం స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సిఫార్సును పరిశీలించి తొమ్మిది మంది బాధితులకు రూ.5.12 లక్షలు మంజూరు చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నేతలు మురళి, రమేష్, బాధితులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వ్యాధులకు, రోగులకు వారధులు ఫార్మాసిస్టులే

## - కార్యక్రమంలో సీఐ మహేశ్వర్

- అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం ర్యాలీ
- వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడతారు

ప్రజాభూమి ప్రతినిధి -చిత్తూరు:

వ్యాధులకు, రోగులకు వారధులు ఫార్మాసిస్టులే అని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (అటానమస్) కళాశాల చైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ చైర్మన్ రావూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతీశ్వరిలు తెలిపారు. గురువారం చిత్తూరు మురకంబట్టు ఆర్వీఎస్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అటానమస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడతాడన్నారు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి మందులు




వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరోగికీ అందరికీ సురక్షితమైన, సమర్థవంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మాసిస్టులు కృషిసల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగుపరచి, రోగుల భద్రతను నిర్ధారించే, పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మాసిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం, నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగికి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పనిచేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు. కానీ జ్ఞానం, అనుభవం పరంగా వారు డాక్టర్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు వన్ టౌన్ సీఐ మహేశ్వర, ట్రాఫిక్ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు సుస్థిర జీవనోపాధులు కల్పనే ముఖ్య లక్ష్యం - ఏపియం మునెయ్య

ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ మండల స్థానిక వెలుగు కార్యాలయం లో ఏపియం, సీసీ లు, విఓఏ లు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు సభ్యులు ఈ ఆర్థిక సంవత్సరం లో వారు బ్యాంకు రుణాలు, సి.ఐ.యాఫ్, స్త్రీ నిధి, ఉన్నతి రుణాలు ఏ నెలలో ఏ సభ్యురాలికి, ఏ లోన్ ఏ అవసరానికి అవసరమో ఇప్పటికే ప్రణాళిక చేయడం జరిగింది, ఆ ప్రకారం వారు తీసుకొనే రుణాలు సుస్థిర జీవనోపాధులు ఏర్పాటు చేసుకోవాలని ఏపియం మునెయ్య తెలియ జేశారు, ఈ సందర్భంగా ఇప్పటికే ఈ ప్రణాళిక ప్రకారం పశువులు కొనుగోలుకు ఆసక్తి కలిగిన వారితో ఈ నెల 15 తేదీ నుండి 24వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వెటర్నరీ డాక్టర్‌తో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఆ ప్రకారం వారికి నచ్చిన యూనిట్లు వారికి నచ్చిన స్థలంలో



కొనుగోలు చేయవచ్చునని తెలియ జేశారు, అలాగే మార్చి 31 తేదీ 2025 నాటికి సంఘంలో సభ్యురాలు వారీగా పొదుపు లు తో పాటు అంతర్గత అప్పులు, సిఐఎఫ్, బ్యాంక్ లోన్, స్త్రీ నిధి, ఉన్నతి, ఇతర రుణాలు నిల్వలు ఖచ్చితంగా సేకరించి నమోదు చేయడం, అలాగే ఏప్రిల్ నుండి నెల వారీగా లావాదేవీలు నమోదు చేయడం జరుగుతుంది , ఈ మొత్తాలు సంఘం లో పుస్తకాలు మొబైల్ బుక్ కీపింగ్ రెండు కూడా వాస్తవానికి ఏమి ఉందో అదేలా నమోదు చేసి 100 శాతం పారదర్శకత ఉండాలని తెలియ జేశారు. అంతకు ముందు ఏపియం మునెయ్య మాట్లాడుతూ ఇంకా పెండింగ్ ఉన్న వార్షిక ఋణ ప్రణాళిక, సభ్యులు ముఖ నమోదు త్వరగా పూర్తి చేయాలని, సంఘం ఋణ ప్రణాళిక ప్రకారం సంఘాలలో బ్యాంకు లోన్, స్త్రీ నిధి, ఉన్నతి రుణాల మంజూరు కొరకు డాక్యుమెంట్ చేసి ఋణాలు మంజూరు చేయించి 100 శాతం డిమాండ్ ప్రకారం రికావరి చేయించాలి. దీని తో పాటు మహిళలు వివిధ రకాలు వ్యాపారాలు చేయడానికి ఆసక్తి కలిగి అర్హత కలిగిన వారికి పీఎం ఈజీపి, పిఎం ఎఫ్ ఈ లోన్స్ కొరకు బ్యాంకు లలో సంప్రదించి రుణాలు మంజూరు చేయడం అలాగే బ్యాంక్ లలో ఉన్న వివిధ రకాల స్కీమ్ లు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. ఈ సమావేశం లో సీసీ లు వెంకటరత్నం, వీరజిన్నప్ప, పయని, జీవ విఓఏ లు తదితరులు పాల్గొన్నారు

# చిన్నశేష వాహనంపై గురువాయూరు శ్రీకృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్ప దర్శనం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన గురువారం ఉదయం శ్రీమలయప్ప స్వామి వారు ఐదు తలల చిన్నశేష వాహనంపై గురువాయూరు శ్రీకృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది.

## చిన్నశేష వాహనం - కుటుంబ శ్రేయస్సు

చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎం బి యు లో ఘనంగా ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి – చంద్రగిరి :

మండల పరిధిలో ఏ రంగంపేట మోహన్ బాబు యూనివర్సిటీలో ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సమాజానికి ఫార్మాసిస్ట్‌లు అందిస్తున్న సేవలు, వారి నిబద్ధతను గుర్తించుకోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా, విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు కళాశాల యాజమాన్యం వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. విద్యార్థులకు రంగోలి, పోస్టర్, మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ వేడుకల్లో



భాగంగా, ఔషధాల సరైన వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఒక కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కుంచివారిపల్లి,



బండారుపల్లి, రంగంపేట గ్రామాలను సందర్శించి, మందులు వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటిని సరైన సమయంలో క్రమం తప్పకుండా వాడటం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సుమారు 285 మంది ప్రజలు లబ్ధి పొందారు.ఈ సందర్భంగా ఎంబీ స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ డీన్ మాట్లాడుతూ ఆధునిక ఆరోగ్య సంరక్షణలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర ఎంతగానో విస్తరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాలను సమన్వయం చేసిన విద్యార్థులను, అధ్యాపకులను యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామారావు, మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. సారథి అభినందించారు.

# రెవెన్యూ కేసు లకు సంబంధించి సకాలం లో కౌంటర్ లు దాఖలు చేయండి

## కౌంటర్ దాఖలులో అలసత్వం తగదు:జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

జిల్లా ప్రధాన కోర్టు లో నమోదైన రెవెన్యూ కేసు లకు సంబంధించి సకలాం లో స్పందించి కౌంటర్ లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్



గురువారం జిల్లాలో రెవెన్యూ కేసులు పెండింగ్ తో కలసి తహశీల్దార్ లు, ఎం పి డి ఓ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధా రెవెన్యూ శాఖకు సంబంధించి 59 కేసులు ఉ గుర్తించడం జరిగిందని, వీటికి సంబంధించి వె ఆదేశించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంత ఉంటుందన్నారు. మండలాల పరిధిలో నమోదైన తీసుకోవాలని తెలిపారు. మండల ఎగ్జిక్యూటి అవగాహన కల్పించాలన్నారు. కేసుల పరిష్కార సకాలంలో కౌంటర్ లు దాఖలు చేయాలన్నా మరియు స్థితిని పరిశీలించుకోవచ్చన్నారు. ప్ర రోజులలో రిటర్న్ స్టేట్మెంట్, కౌంటర్లు వేయాలని ఆదేశించారు. జిల్లా కోర్టుల నె రెవెన్యూ కేసు లకు సంబంధించి తహశీల్దార్లను సమన్వయపరచేలా విఆర్ఓ స్థాయి సిబ్బందిని లైజన్ అధికారిగా నియమించడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇతర సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

కార్మికుల, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని 13 గంటలుగా మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు



ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ వద్ద 13 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అందులో భాగంగానే అసెంబ్లీలో ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలుగా నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహమయ్యాయి అనడానికి ఇదే ఉదాహరణ అన్నారు. మహిళలను రాత్రి షిఫ్ట్ లలో సైతం పనిచేయించుకోవచ్చని వీరికి 13 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. అధికారానికి రాక ముందు ఒకలా అధికారంలో మరోలా ఓటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 13 గంటల పని విధానం పై కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఆందోళన తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ మునస్వామి, విజయభాస్కర్, హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ నేత, దేవా, సోము, శాంతి, చిలకమ్మా, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అలంకారంలో శ్రీశక్తి చాముండేశ్వరి దేవి

## -తుమ్మలగుంటలో దేవి శరన్నవరాత్రుల వైభవం

ప్రజాభూమి – తిరుపతి రూరల్ :

తిరుపతి రూరల్ మండల తుమ్మలగుంట క్రాస్‌రోడ్డు యల్ఎస్‌నగర్ కాలనీలోని శ్రీశక్తి చాముండేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల నాలుగో రోజు గురువారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయదారులుగా వై.వి.రమణప్ప, అలివేలు, ఎం.నాగరాజు, .అనిత, పి.ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు దంపతులు వ్యవహరించారు. ప్రధాన అతిథులుగా వేణుగోపాల్ నాయుడు దంపతులు, టిడిపి తిరుపతి



రూరల్ అధ్యక్షుడు ఎ.ఈశ్వర్ రెడ్డి, కత్తి సుధాకర్, నాగూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. భక్తి సంగీతకారిణి యశోద బృందం ప్రత్యేక భక్తి గీతాలాపన చేసి వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చారు. ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి పూర్ణకుంభంతో ఉభయదారులు, అతిథులను ఘనంగా స్వాగతించారు. అతిథులు, ఉభయదారులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు, చీరలు, చిత్రపటాలు బహూకరించి ఘనంగా సత్కరించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నదానం లో పాల్గొనారు. ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఆలయ పురోహితులు, సిబ్బంది కృషి చేశారు.

# గూడూరులో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి – గూడూరు టౌన్ :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గూడూరులో విస్తృత స్థాయి శుభ్రతా కార్యక్రమాలు జరిగాయి. గూడూరు టిట్కో హౌసెస్ వద్ద మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ శుభ్రతలో భాగస్వాములు కావాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం కోసం చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ ఏర్పాటు చేసిన చెత్త బిందెల్లోనే వేయాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రతా కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరుగుతున్నప్పటికీ, ప్రజల చొరవ లేకపోతే పూర్తి ఫలితాలు సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణకు మున్సిపల్ సిబ్బంది కష్టపడుతున్నారని, వారిని సహకరించాల్సిందిగా కమిషనర్ కోరారు..స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చి పరిసరాల శుభ్రతలో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా వీధులు, మురికివాడలు, కాల్వలు, రహదారులపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అలాగే శుభ్రమైన గూడూరు ఆరోగ్యకరమైన గూడూరు అనే నినాదంతో ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించి, స్థానికులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హి సేవ క్రమంలో గూడూరులో వివిధ ప్రాంతాల్లో ఇంకా పలు శుభ్రతా కార్యక్రమాలు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు.



# పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ తిరుపతి సాధ్యం - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



ప్రజాభూమి – తిరుపతి నగరం :

పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ తిరుపతి సాధ్యమని ఆ దిశగా ప్రజలందరూ అడుగులు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం మహిళా విశ్వవిద్యాలయం, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని తెలిపారు. దేశ ప్రధాని మోడీ జన్మదినం నుంచి మహాత్మా గాంధీ జయంతి వరకు దేశ వ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య కార్మికులతో భాగస్వామ్యం అయ్యి పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని అందరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమా, డిప్యూటీ కమిషనర్ అమరయ్య లు మాట్లాడుతూ మన ఇళ్లే కాకుండా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో ఈ మార్పు తెస్తే త్వరగా ప్రజల్లో అవగాహన వస్తుందని తెలిపారు. 14 రోజులు పాటు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ భాగస్వాములు అయ్యి స్వచ్ఛ తిరుపతి సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, రజక కార్పొరేషన్ మెంబర్ కరాటే చంద్ర, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మహిళా విశ్వవిద్యాలయం రిజిస్టర్ రజనీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, విశ్వవిద్యాలయం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వీరేంద్ర ఆచారి సన్మానం...



ప్రజా భుమి ప్రతినిధి – తొట్టంబేడు :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన చింతా రాజేంద్ర నీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వీరేంద్ర ఆచారి గురువారం ఆయన నివాసం లింగమ నాయుడు పల్లి గ్రామంలోని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కలిసి ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.

## చిత్తూరు హైరోడ్ విస్తరణకు ఆర్‌డీ ప్లాన్ ఆమోదం

### -కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ పి. నరసింహ ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

కట్ట మంచి రైల్వే బ్రిడ్జి నుంచి హైరోడ్ కిష్టని గుడి వరకు 750 మీటర్లు మాస్టర్ ప్లాన్ లో అప్రూవల్ అయినటువంటి రోడ్డు 100 అడుగు విస్తరణకు సంబంధించిన ఆర్‌డీ (రోడ్ డెవలప్‌మెంట్) ప్లాన్ అధికారికంగా ఆమోదం పొందింది. చిత్తూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా హైరోడ్ విస్తరణకు కీలకమైన మరో అడుగు ముందుపడింది. ఈ ఆమోద పత్రాన్ని నగరపాలక కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ట్రాఫిక్ సమస్యలు తగ్గించి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. రోడ్డులు అభివృద్ధి తోనే పట్టణాలు అభివృధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర, శుభప్రద, బిల్డింగ్ సూపర్వైజర్ బాలాజీ,బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## పండిత దీన దయాల్ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి :

మండల కేంద్రమైన చంద్రగి రిలోభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిత దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని మం డల పార్టీ అధ్యక్షుడు కాకి మాను ముని రాజ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వెంకటముని మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పూర్వాధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త ఏకాత్మత మానవతవాదము మరియు అంతోదయ స్ఫూర్తి ప్రదాత పండిత దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి చంద్రగిరి నందు జరుపుకోవడం శుభపరిణామం అన్నారు ఆయన ఆశయాలకు అనుగుణంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ అంతోదయస్ఫూర్తితో అనేక అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు . ఈ క్రమంలో బిజెపి సీనియర్ నాయకులు టి సుబ్రమణ్య యాదవ్ మాట్లాడుతూ దీన్ దయాల్ ఆశయాలకు కట్టుబడి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. పండిత్ దీన దయాల్ జయంతి పురస్కరించుకొని, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్. మునిగంగిరెడ్డి, చంద్రబాబు యాదవ్, ఆర్ఎస్ఎస్ నాయకులు ధనంజయ రెడ్డి, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్, నవీన్ కుమార్ రెడ్డి, టి ఏ వి ప్రసాద్, మహిళా మోర్చా నాయకులు ప్రశాంతి, చంద్రకళ, పుష్పలత, ఇందు శేఖర్, కిరణ్, సంగీతం దొరస్వామి, నరేష్ కుమార్ నాయుడు, మోహన రాజులు, శశి కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు తుడా ఛైర్మన్ సాదర వీడ్కోలు



ప్రజాభూమి – తిరుపతి నగరం:

రెండు రోజుల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి గురువారం తిరుపతిలో ఘనమైన వీడ్కోలు లభించింది. నగరంలోని తాజ్ హోటల్ సమీప హెలిప్యాడ్ వద్ద తుడా ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు సాదరంగా వీడ్కోలు పలికారు..ఈ సందర్భంగా తుడా పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి వివరాలు అందజేశారు. తిరుపతి అభివృద్ధి పథకాల్లో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని సీఎం ప్రత్యేకంగా సూచించినట్టు సమాచారం.

## చిట్టెమ్మ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి – తిరుపతి నగరం :

తిరుపతి రూరల్ మండలం యోగిమల్లవరం గ్రామానికి చెందిన చిట్టెమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని , స్థానిక నాయకులతో కలసి చిట్టెమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# అపవిత్రమవుతున్న తలకోన

### పవిత్ర ఆలయ చుట్టూ మద్య మాంస విందులు - అసాంఘిక కార్యకలాపాలపై భక్తుల ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి – యర్రవారిపాలెం :



సహజ సౌందర్యానికి ప్రతీకగా, ఆధ్యాత్మికతకు నిలయంగా, రాష్ట్ర ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తలకోన శ్రీ సిద్దేశ్వరీ సమేత సిద్దేశ్వర స్వామి ఆలయం చుట్టూ నెలకొన్న పరిణామాలు భక్తులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయి. ఎంతో ఘనతగల పవిత్ర ఆలయ ప్రాంగణం సమీపంలోని ఈ పవిత్ర స్థలంలో మద్యం, మాంసాహార విందులు జరుగుతున్నాయని ఆరోపణలు భక్త సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తున్నాయి.తలకోన అంటే కేవలం పర్యాటకం మాత్రమే కాదు, అది సహజ అరణ్య సౌందర్యం, జలపాతం, ఆధ్యాత్మిక వాతావరణం ఆల్ ఇన్ వన్ అని పేరుగాంచింది. ఇక్కడి పవిత్రత, ప్రశాంతత, ప్రకృతి మధ్యలోని ధ్యానమందిరం తరహా వాతావరణమే భక్తులను ఆకర్షిస్తోంది. అయితే ఇక్కడ జపం, ధ్యానం జరగాల్సిన ప్రదేశంలో మద్యం సీసాలు, మాంస విందులు దర్శనమివ్వడం మనసు కలచివేస్తోందని కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భక్తుల వాణీ ప్రకారం... తలకోన పవిత్రతను ఈ విధంగా అపవిత్రం చేస్తే భక్తి భావన దెబ్బతింటుందని, ఈ క్షేత్రం తమకు ఒక ఆధ్యాత్మిక శక్తి కేంద్రం, ఇక్కడి పవిత్రతే ఆకర్షణ, కానీ ఇప్పుడు ఆ ప్రశాంతతకు మచ్చతగలుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యేపులివర్తి నానిగారు ఎంతో కష్టపడి ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయించి ఆలయ పవిత్రత ఆధ్యాత్మికత పెంపొందించాలని గట్టి సంకల్పంతో పనిచేస్తుంటే ఇక్కడ పరిస్థితి లు ఆలయ ప్రతిష్ట తను దెబ్బతీసే లా ఉన్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఆలయ ప్రతిష్ట ను దిగజార్చే మద్యం, మాంసం ఆలయ పరిసరాల్లో పూర్తిగా నిర్మూలన చేయాలని కోరుకుంటున్నారు. భక్తులు చెబుతున్నది ఏమిటంటే సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటికార్యకలాపాలకు కేంద్రంగా మారాయని ఇది తలకోన ప్రతిష్టకు మచ్చ అని పేర్కొన్నారు.భక్తుల డిమాండ్లు: తలకోన పవిత్రతను కాపాడేందుకు భక్తులు కొన్ని కీలక డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆలయపరిసరాల్లో మద్యం, మాంసం తేవడాన్ని కఠినంగా నిషేధించి, కఠిన చర్యలు తీసుకుని తలకోన పవిత్రతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తలకోన పవిత్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, తలకోన కేవలం పర్యాటక క్షేత్రం కాదు, ఒక ఆధ్యాత్మిక శక్తి కేంద్రం అని భక్తులు ఏకస్వరంతో తెలియజేస్తున్నారు. ఆలయ పవిత్రతను కాపాడుకోవడం అధికారుల బాధ్యతమాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యతని భక్తులు ముక్తకంఠంతో వాదిస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం

### - ఎస్వి వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగంలో వేడుకలు




ప్రజాభూమి– తిరుపతి నగరం :

ఎస్వి వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగంలో ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మాన్ని ప్రిన్సిపాల్ అదనపు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ జి. రవి ప్రభు, రుయా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ జె. రాధా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు మాట్లాడుతూ వైద్య రంగంలో ఔషధ నిపుణుల పాత్ర అత్యంత ప్రధానమైనది. వైద్యులు రోగిని పరీక్షించిన తర్వాత సరైన ఔషధ వినియోగంపై పేషెంట్లకు అవగాహన కల్పించే బాధ్యత ఫార్మసిస్టది. పేద రోగుల కోసం అహర్నిశలు సేవలందించడంలో వీరి కృషి మరువలేనిది అని తెలిపారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ జె. రాధా మాట్లాడారు ఆసుపత్రులలో ఔషధ నిపుణులు ఎంతైనా అవసరం. వైద్యానికి తోడ్పడటమే కాకుండా పరిశోధనలోనూ వీరి పాత్ర కీలకం. ఒక రోగి సంపూర్ణ ఆరోగ్యంతో ఆసుపత్రి విడిచి వెళ్ళడంలో ఫార్మసిస్టుల సహకారం అత్యంత ప్రధానమైనది అని పేర్కొన్నారు. అనంతరం ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ భారతి మాట్లాడుతూ, ఫార్మసిస్టు కేవలం ఆసుపత్రులకే పరిమితం కాదు. వైద్య విద్యార్థులకు కూడా ఔషధ తయారీ, ప్రయోగశాలా పద్ధతులపై తర్ఫీ ఇవ్వడం ద్వారా మెరుగైన వైద్య సేవలకు వీరు దోహదపడుతున్నారు అని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. నాదముని, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అరుణ్ సెల్వకుమార్, జిల్లా కోశాధికారి ఎం. నరేష్, కొండయ్య సిపిఓ, ప్రభాకర్ ఎస్పిఓ, గిరిధర్, శశిధర్, రామకృష్ణ, బాలరాజు నాయుడు, చంద్రకళ, సుష్మ, నాగేంద్ర, ఇందుమతి, జిల్లా ఫార్మసిస్టులు, ఎస్వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు ప్రాంతంలో నరువి హాస్పిటల్ సేవలు

### - హార్ట్ అండ్ న్యూరాలజీ స్పెషలిస్ట్స్ మెడికల్ క్యాంప్



ప్రజా భూమి ప్రతినిధి – చిత్తూరు :

చిత్తూరు ప్రాంతంలోని గుండె రోగులు మరియు గుండె సంబంధిత సమస్యలు ఉన్న రోగులు నర్వి హాస్పిటల్ వైద్య నిపుణుల నుండి నేరుగా చికిత్స పొందే అవకాశం కల్పించబడింది. దీని కోసం వైద్య శిబిరం గురువారం ప్రారంభించారు. చిత్తూరు ప్రీతం హాస్పిటల్ మరియు వెల్లూరు నర్వి హాస్పిటల్ సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాయి. చిత్తూరు ప్రాంతంలోని గుండె రోగులు నరాల సంబంధిత రోగులు చికిత్స కోసం వెల్లూరు నరువి ఆసుపత్రికి వచ్చే సమయం ఖర్చును తగ్గించడానికి, నరువి హాస్పిటల్ వైద్య నిపుణులు చిత్తూరులో నేరుగా చికిత్స అందించగలిగేలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వెల్లూరు నరువి హాస్పిటల్ చిత్తూరు ప్రీతం హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరం నేటి నుండి చిత్తూరు ప్రీతం హాస్పిటల్‌లో ప్రారంభమైంది. ఈ శిబిరం నెలకు రెండుసార్లు నిరంతరం ఈ ఆసుపత్రిలో జరుగుతుంది. ప్రీతమ్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర కుమార్, నర్వి హాస్పిటల్ కార్డియాక్ సర్జన్లు డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రే జార్జ్ మరియు నరంబిల్ సర్జన్ డాక్టర్ లోకే రోగులను పరీక్షించి చికిత్స చేస్తారు. వెల్లూరులోని నరువి హాస్పిటల్‌లో శస్త్రచికిత్స అవసరమయ్యే రోగులకు శస్త్రచికిత్స చేయడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.ఈ వైద్య శిబిరం ప్రారంభోత్సవం ప్రీతమ్ హాస్పిటల్‌లో జరిగింది. నరువి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రే జార్జ్, డాక్టర్ లోకేష్ మరియు ప్రీతమ్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## అభివృద్ధి పనుల కొరకు ముఖ్యమంత్రికి శంకర్ రెడ్డి వినతి



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి వినతి పత్రం అందించారు. గురువారం తిరుపతి తాజ్ హోటల్ హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శంకర్ రెడ్డి కలిసి నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి పనులను వివరించడం జరిగినది. అభివృద్ధి చేయవలసిన నాగలాపురం వయా టీపి కోట మార్గంలో చిన్నపాండురు, టీపి పాలెం నుంచి వెంకటరాజుల కండ్రిగ వరకు కొత్త తారు రోడ్డు నిర్మాణానికి, ఊతుకోట మెయిన్ రోడ్డు పనులకు, నిధులు మంజూరు చేయాలని కోరారు. పనులు వెంటనే చేపట్టి పూర్తయ్యాల చూడాలని చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ను కోరారు.

## గజవాహనంపై గజలక్ష్మి అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ...



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి :

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా గురు వారం రాత్రి గజలక్ష్మి అలంకరణలో చంద్రగిరి పురవీధుల్లో ఊరేగారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మవారికి సుగంధ పరిమళ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం గావించి, పట్టు వస్త్రములు కట్టి, బంగారు ఆభరణములు, సుగంధ పరిమళ పుష్పాలతో సింగారించి భక్తులకు దర్శన ఏర్పాటు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయము ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరిఉత్సవమూర్తిని వాహన మండపానికి తీసుకువచ్చి గజలక్ష్మి అలంకరణ నిర్వహించి, గజ వాహనంపై అధిష్టింపజేసి, మంగళ వాయిద్యాలు, బ్యాండ్ మేళాలు, నడుమ చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అడుగడుగున టెంకాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ క్రమంలో ఉభయ దాతలైనఎస్. హేమావతి, పి. సత్యనారాయణలకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ ఈవో మమత ఉభయ దాతలకు ప్రత్యేక ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలోపాలకమండలి సభ్యులు యం. గోపాల్ రెడ్డి ,యం.గోపీనాద్, ఆర్. వెంకటముని, యు. భారతి, ఢీ.మునిరత్నమ్మ , కే. దుర్గా, పి. పాపమ్మ, జీ దేవి, యోగానందం, బీవీ స్వప్న, పి పద్మావతి, భక్తులు పాల్గొన్నారు.

## అన్ని పత్రాలతో శిరస్త్రాణం ధరించి ప్రయాణించండి

### - పెళ్లకూరు మండలంలో పెన్నేపల్లి వద్ద వాహనాలు తనిఖీలు ఎస్ఐ కె. నాగరాజు



ప్రజా భూమి ప్రతినిధి – పెళ్లకూరు :

వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు శిరస్త్రాణం ధరించి ప్రయాణించాలని పెళ్లకూరు ఎస్సై నాగరాజు సలహాలు ఇచ్చారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి 71 వ జాతీయ రహదారి నెలబల్లి సమీపంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ విధిగా ఉండాలని, దీనితో పాటు ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వాహన దారిని వద్ద తప్పక ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రమాదంలో ప్రాణాలు కాపాడే హెల్మెట్ తప్పక ధరించి ప్రయాణం చేయాలని తెలియజేశారు. సరియైన పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుములు వేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుకేతు పూజ చేసిన నారా బ్రాహ్మణి దేవాన్ష్

### - శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనార్థం విచ్చేసిన మంత్రి లోకేష్ కుటుంబం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి, నారా దేవాన్ష్ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఆలయ ప్రాంగణంలో వారికి ఘన స్వాగతం లభించింది. వారి కోసం ప్రత్యేక రాహుకేతు పూజా కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, బొజ్జల బృందమ్మ సమన్వయంతో నిర్వహించారు వేద పండితులు నారా బ్రాహ్మణి, నారా దేవాన్ష్‌లకు ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని బొజ్జల రిషితా రెడ్డి, బృందమ్మ చేతులమీదుగా అందజేశారు.

## ప్రతి కుటుంబంలో స్త్రీ ఆరోగ్యవంతంగా ఉండాలి " డాక్టర్ జితేంద్ర '



ప్రజాభూమిప్రతినిధి - పెళ్లకూరు

తిరుపతి జిల్లా కలుకూరు మండలంలో కుటుంబంలో స్త్రీ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కు టుంబం శక్తివంతంగా, ఆర్థిక పరమైన అభివృద్ధికి దోహదపడు తుందని పెళ్లకూరు వైద్యాధికారి జితేంద్ర సూచించారు. గురువారం పెళ్లకూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని శిరసనంబేడు గ్రామంలో ప్రధాని మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అను కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించే స్త్రీ ఆరోగ్యపరంగా పరిపుష్టి చెందాలని తెలియజేశారు. కుటుంబ భారాన్ని మోసే ఆ కుటుంబంలోని స్త్రీ ఆరోగ్యకరంగా ఉంటేనే అన్నింటినీ సాధించవచ్చని వివరించారు. గ్రామ పరిధిలో ఉన్న హెల్త్ వెల్నెస్ సెంటర్ లో చిరు వ్యాధులకు చికిత్స, ప్రాథమిక వైద్యం పొందవచ్చని సూచించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి రెడ్డి, బిజెపి నాయకుడు నరేందర్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ ఎస్ కె.రియాజ్, హెచ్ వి ద్రాక్షాయని, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ( సి హెచ్ ఓ ) తులసి, ఏ ఎన్ ఎమ్స్ గీత, ఆశా కార్యకర్తలు మనెమ్మ, సుమతి, బుజ్జమ్మ, గురవమ్మ, నాగేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణలో నాయుడుపేట శ్రీ పోలేరమ్మ

### - నాయుడుపేట పట్టణంలో వెలిసిన పోలేరమ్మ గుడి దగ్గర నవరాత్రి ఉత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్

నాయుడుపేట పట్టణంలో వెలిసి ఉన్న పోలేరమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం శ్రీ పోలేరమ్మ అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## భారీ వృక్షం నుండి కాపాడండి మహా ప్రభో

### - పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులువినతి



ప్రజాభూమిప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండల ఆరూరు గ్రామంలో ఎల్లమ్మ దేవస్థానానికి వెళ్లే దారిలో ఒక భారీ వృక్షం రోడ్డుపైకి వంగి కూలిపోయే పరిస్థితుల్లో ఉందని గురువారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఉరుములు మెరుపులు పిడుగులతో కురిసిన వర్షానికి భారీ పిడుగు శబ్దంతో బాలజంగం శ్రీనివాసులు ఇంట్లో ఉన్న ఎల్ఈడి టీవీ ఫ్యాన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా కాలిపోయి సుమారు 20, 000 రూ వరకు ఆర్థిక నష్టం వాటిల్లందని, అదేవిధంగా పక్కనే ఉన్న జడ్పీ హైస్కూల్ నందు కూడా ఎలక్ట్రానిక్ సామాగ్రి దెబ్బతిందని తెలిపారు. కులేందుకు సిద్ధంగా ప్రమాదం భరింతంగా ఉన్న ఈ చెట్టు క్రింద నుండి నిత్యం ఈ రోడ్డు వెంట ప్రజలు, స్కూల్ పిల్లలు, వృద్ధులు, వాహనదారులు, రాకపోకలు సాగిస్తుంటారు. ఆ చెట్టు సమీపంలో చేరుకునే సమయంలో ఆ చెట్టును క్షణాల్లో దాటి జనాలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇకముందు రాబోయే వర్షాకాలం గనుక ఏ వృక్షం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉంది కనుక ఈ చెట్టును తొలగించి ప్రజలకు మరియు స్కూల్ పిల్లలకు వాహనదారులకు భయాందోళన తొలగించాలని గ్రామస్తులు పాఠశాల పిల్లలు పంచాయతీ కార్యదర్శి జనార్దన్ కు వినతి పత్రం అందజేశారు.

## స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్" మహిళల ఆరోగ్యం కోసం స్పెషల్ మెగా మెడికల్ క్యాంపు నిర్వహణ..!

### - ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన సూపరిండెంట్ డా. అరుణ, మండల హెల్త్ ఆఫీసర్ డా. కుసుమ, వైద్య సిబ్బంది



ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి


నియోజకవర్గంలో స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం భాగంగా మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి విచ్చేశారు. సూపరిండెంట్ డా. అరుణ, మండల హెల్త్ ఆఫీసర్ డా. కుసుమ, తమ వైద్య సిబ్బందితో కలిసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మెడికల్ క్యాంపును రిబ్బన్ కత్తిరించి సుధా రెడ్డి ప్రారంభించారు. హాస్పిటల్‌లోని వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేసి ప్రజల సంపూర్ణ ఆరోగ్యంకోసం ప్రార్థించారు. అనంతరం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఐ సి డి ఎస్ స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూమనకు అందని వాటిపై ఆరాటపడక, సులభంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, జామకాయల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కరోనా సమయంలో ఇంటి మిద్దెపై విత్తనాల ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండించానని గుర్తుచేశారు. అకాల మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరమని హితవు పలికారు. ప్రతి ఇంటిలో కనీసం నాలుగు రకాల ఆకుకూరలు, తీగచెట్లు నాటి వాటి ద్వారా మంచి ఆరోగ్యాన్ని సంపాదించుకోవచ్చని ప్రోత్సహించారు. అలాగే కాలంతో పాటు మన ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని, కుటుంబం, నమ్ముకున్న వారి కోసం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిందని సూచించారు. సుధా రెడ్డి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య పరీక్షలు ప్రజలు వినియోగించుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు. అనంతరం సూపరింటెండెంట్ డా. అరుణ మాట్లాడుతూ "స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్" ప్రత్యేక మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి 231 మంది మహిళలకు గైనకాలజీ, ఆర్థో, ఈఎన్టిటి, జనరల్, కంటి వైద్య పరీక్షలు మరియు ఫిజియోథెరపీ విభాగాల్లో వైద్య సేవలు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి మహిళల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా, పట్టణ అధ్యక్షుడు ధనుంజయ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్ములు, పలువురు పార్టీ నాయకులు, వైద్యులు డా. అరుణ, డా. మురళి మోహన్, డా. మానస గంగ్, డా. కవిత, డా. స్వర్ణలత, డా. కీర్తి, డా. హిమబిందు, డా. పవన్, డా. రవీంద్రనాథ టాగోర్, డా. జీనత్ ఫర్వానా, డా. హేమంత్, డా. చూస్మా మరియు హెూమియోపతి వైద్యులు, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.

## తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించిన ఉపరాష్ట్రపతి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు : భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ గురువారం మధ్యాహ్నం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించారు. అధికారిక పర్యటనలో భాగంగా తిరుపతికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించిన ఉపరాష్ట్రపతి, అనంతరం అమ్మవారి మూల విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆశీర్వాద మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు, జేఈవో వీరబ్రహ్మం కలిసి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు దివాకర్ రెడ్డి, శ్రీ రామ్మూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీవీఎస్వో మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దీన దయాల్ చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ చంద్రప్ప



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిదాత పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం ఘనంగా జరిగింది బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప కార్యాలయంలో నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమంలో దీనదయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి చంద్రప్ప పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ కలలుగన్న సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పార్టీ ఉన్నత స్థితికి ఆయన చేసిన త్యాగం, కృషి ఒక కారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు ప్రియాంక, పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్యక్షులుగా, భారతీయ జనసంఘ్ ఏకాత్మతా మానవతావాది సిద్ధాంతకర్తగా, భారతీయ జనతా పార్టీ హైందవ సిద్ధాంతకర్తగా చిన్నతనం నుంచి దేశం కోసం, ధర్మం కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, దేశ ప్రజల ఐక్యత కోసమే అహర్నిశలు పనిచేసి తన ప్రాణాన్ని త్యాగం చేయడం జరిగినదని కోలా ఆనంద్ వెల్లడించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక'స్వదేశ్ లకు సంపాదకీయులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదానికి ఆజ్యం పోసారు. తదుపరి 1968 ఫిబ్రవరి 11న ఆయన అకాల మరణం చెందినారు. ప్రతి ఒక్కరూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ యొక్క ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని యువతకు కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, గరికపాటి రమేష్ బాబు, ప్రజ్ఞాశ్రీ, జీవి అమర్నాథ్, అమ్మపాలెం రమణారెడ్డి, పట్టణ బీజేపీ నేతలు బొక్కసం కిరణ్ మణి, కన్నా వెంకటేశ్వర్లు, లింగాబత్తిన గోపాల్, కోనేటి అయ్యప్ప, వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, హుకీం సింగ్, కిశోర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, భరత్ నాయుడు, నాగశేషు, సంజాకుల మురళి, కొండమిట్ట రవి, గాలి రమేష్, మారీ, పవన్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఫార్మసీస్టల అమూల్యమైన సేవలు

### - సీనియర్ ఫార్మసీస్ట్ రాము గుప్తా, జూనియర్ ఫార్మసీస్ట్ చక్రపాణిని సన్మానించిన అమరా జనార్ధన్



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఫార్మసీస్ట్‌లు అందిస్తున్న అమూల్యమైన సేవలను గుర్తిస్తూ తిరుపతి జిల్లా డ్రగ్గిస్ట్ అండ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అమరా జనార్ధన్ గురువారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సీనియర్ ఫార్మసిస్ట్ రాము గుప్తా, జూనియర్ ఫార్మసిస్ట్ చక్రపాణిని దుప్పట్లు కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ రాము మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణలో ఫార్మసీస్ట్‌లు పోషించే కీలక పాత్రను గుర్తించేందుకు ప్రతీ సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన మందుల వాడకాన్ని అందించడంలో, రోగుల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఫార్మసీస్ట్‌ల అంకితభావం విశేషమని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని రక్షించడంలో, ప్రోత్సహించడంలో ఫార్మసీస్ట్‌లు చేస్తున్న అవిశ్రాంత కృషి సమాజానికి ఆదర్శమని రాము అభిప్రాయపడ్డారు.

# పిట్టివానిపల్లి గ్రామస్థులు ఆందోళన

### - గ్రామస్థులు తహసీల్దారు కు వినతిపత్రం



ప్రజాభూమిప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం పిట్టి వానిపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా బడా బాబులు చెరువులు నిర్మా ణం ఆపకుంటే ఆత్మహత్యకు పాల్పడతామని పిట్టివానిపల్లి గ్రామస్తులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ నవీన్ మాట్లాడుతూ పిట్టివానిపల్లి గ్రామంలో అసైన్మెంట్, భూములు ప్రభుత్వ భూములు అన్ని ఉన్నాయని వాటిలో కొందరికి పట్టాలు ఉన్నాయి పట్టా లేని వాళ్ళు అందరూ రొయ్యలు సాగు చేసుకుంటున్నారని ఆ భూములు పైన పూర్తి సర్వే నిర్వహించి మాపై అధికారులకు తెలియజేసి ఎవరికి ఏ విధంగా సహకారం అందించాలో ఆ విధంగా సహాయం చేకూరుతుందని తెలియజేశారు.

**గ్రామస్తులు ఆవేదన :** గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ అనాధనం భూములు పోరంబోకు భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసేందుకు జెసిబి లు తెచ్చిపెట్టి ఉన్నారని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. ఏ మాత్రం అధికారులు పట్టించుకోలేదని అధికారులు అక్రమార్కులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని పేద ప్రజలు అయిన మ గ్రామస్తులకు ఎటువంటి న్యాయం జరగడంలేదని పిట్టివానిపల్లి గ్రామస్తులందరూ ఈరోజు తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి తమ ఆవేదనను తాసిల్దార్ కు తెలియజేశారు అదేవిధంగా అక్రమంగా చేపట్టిన రొయ్యల గుంటలను అదుపు చేయకపోతే సహించేది లేదని ఎంత దూరమైనా పోవడానికి వెనకడుగు వేయమని ధర్నాలు చేయడానికి కూడా సిద్ధమని అంతేకాకుండా కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు డబ్బా చేత పట్టి తాగి ఆత్మహత్య పాల్పడతామని హెచ్చరించారు. పై అధికారులు మా యందు దయవుంచి మా గ్రామస్తులందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం జరగకుంటే మాకు చావే దిక్కని గ్రామస్తులందరూ తెలియజేశారు.

## దక్షిణ భారతదేశ మేధావులారా మౌనం వీడండి

- పార్లమెంట్ నియోజకవర్గాలు జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే నష్టపోయేది దక్షిణ భారతదేశమే
- పనుల వాటా లోను వివక్షే
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ప్రాంతీయ భాషలో పరీక్షలు నిర్వహించాలి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

దక్షిణ భారతదేశ మేధావులారా మౌనం వీడి ప్రజల్లోకి రండి అని శ్రీకాళహస్తి కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు,మాజీ ట్రస్ట్ మెంబర్ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ గతంలో భారతదేశాన్ని బ్రిటిష్ వాళ్లు దోచుకున్నారు. నేడు ఉత్తర భారతదేశానికి దోచిపెడుతున్నారు మన నాయకులు, రాబోవు రోజులలో మన బిడ్డల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారుతుంది. 2018 నుంచే ఈ పోరాటం జరుగుతూనే ఉన్నది. ఇప్పుడు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణ భారతదేశంలో పార్లమెంట్ స్థానాలు తగ్గితే మన ఎంపీలకు విలువ ఉండదు. ఉత్తర భారత దేశంలోనే ఎంపీలకు విలువ పెరిగి దక్షిణ భారతదేశంలోనే ఎంపీలకు విలువ లేకుండా పోతుంది. అదేవిధంగా ప్రాంతీయ భాషలను అనగదొక్కి హిందీ భాషను బలవంతంగా దక్షిణ భారతంలో బలవంతంగా రుద్దుతున్నారు. గతంలో దేశ భాషలందు తెలుగుభాష లెస్స అని ప్రముఖులు వర్ణించేవారు. శ్రీకృష్ణదేవరాయులు తెలుగుభాష నేర్చుకొని ఆముక్త మాల్యద అనే గ్రంథాన్ని రచించి తెలుగు గొప్పతనాన్ని దేశానికి చాటి చెప్పారు .నాడు దేశ భాషలందు తెలుగు లెస్స అయితే, నేడు ప్రపంచ భాషలందు తెలుగు లెస్స అని నేను చెబుతున్నాను. ప్రపంచ నలుమూలల నుంచి మన తెలుగువాళ్లు నాటుకుపోయి వున్నారు. అది మన తెలుగుభాష గొప్ప తనం. కాబట్టి మన పిల్లలకు తెలుగులోనే పరీక్షలు పెట్టండి, త్రిభాష విధానాన్ని అవలంబిస్తూ మన దేశంలో హిందీలో పరీక్షలు పెడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఉత్తర భారతదేశస్తులే ఉద్యోగాలలో నాటుకుపోయి, మన పిల్లల భవిష్యత్తును మన నాయకులే నాశనం చేస్తున్నారు. మనం రూ.100/-లు చెల్లిస్తే తిరిగి మనకు పదో పాతికో తిరిగి మనకు ఇస్తున్నది కేంద్రం. అదే కేంద్ర ప్రభుత్వం ఉత్తర భారతదేశానికి రూ.100/-లు కడితే తిరిగి వారికి రూ.12 వేల నుంచి నుండి 15 వేల వరకు వారికి చెల్లిస్తున్నారు. ఇది ఎంత ద్రోహమో దక్షిణ భారతదేశ ప్రజలు , మేధావులు ఆలోచించాలని తెలియజేశారు. కాబట్టి నాటి నుండి నేటి వరకు దక్షిణ భారతదేశ ప్రజలకు స్వాతంత్రం రాలేదు. మిగిలిన సొమ్మంతా ఆదానికి, అంబానికి కేంద్రము దోచిపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి శుభాకర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం ప్రోగ్రాం

ప్రజాభూమిప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం కొక్కు పాలెంలో 8 రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, స్థూలకాయ నివారణ, చక్కెర, నూనె వినియోగం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పౌష్టిక ఆహారం పై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మదన్మోహన్, దేవసేన, సిహెచ్ఓ, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

శుక్రవారం , 26 సెప్టెంబర్, 2025


## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

### ఎంపీడీఓ రాజు, పారా డైరెక్టర్ థామస్ వెల్లడి.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు – దేశంలో పేదరిక నిర్మూలన కోసం సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలని ఆలమూరు ఎంపీడీఓ ఏ రాజు, రావులపాలెం పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లిదానం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై ఆరోగ్య, అంగన్వాడీ, పంచాయతీరాజ్ ఉద్యోగులు, సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు తీసుకోవలసిన నిబంధనలు, పౌష్టికాహారం, వాతావరణంలో సంభవించే మార్పులు, నాణ్యమైన విద్య, సురక్షిత త్రాగునీరు, అందరికి సమన్యాయం అనే అంశాలపై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం పోషకాహార పోస్టర్లను ఆవిష్కరించి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్లకార్డులను ప్రదర్శించారు. పరిపాలన అధికారి ఎం.మెహర్ ప్రకాష్, ఐసీడీఎస్ సూపర్వైజర్ టీఎన్వీ నాగలక్ష్మి, మహిళా ఆరోగ్య సంరక్షణ కార్యదర్శి పి.జయమణి, కోఆర్డినేటర్ జి.చినదుర్గ, పారా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## లిడియా కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.




రావులపాలెం – లిడియా కాలేజీ ఆఫ్ ఫార్మసీ & కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసీస్ట్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్, డైరెక్టర్ ప్రొఫెసర్ పి రాజేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మనోహర్ బాబు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడటంలో, రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఫార్మసిస్ట్ ల సేవ కీలకమైనదన్నారు. ర్యాలీలో విద్యార్థులు పొడగట్లపల్లి వీధులలో తిరుగుతూ ఆరోగ్యం గురించి ఆలోచించండి, ఫార్మసీ గురించి ఆలోచించండి అనే నినాదంతో ప్రజలకు ఔషధాల పైన, ఔషధాలు వినియోగం దుర్వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి శ్రీనివాసరావు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో స్వచ్ఛత హీ సేవా ర్యాలీ

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.




రావులపాలెం – పల్లెలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం రావులపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, అలాగే ప్లాస్టిక్ వస్తువులు నిషేధించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రోడ్లు పక్కన చెత్త తొలగింపు పనులు చేపట్టారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీడీవో సిహెచ్ సుబ్రహ్మణ్యం, డిఎల్డీవొ రాజేశ్వరరావు లు మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వం రోజువారీ కార్యక్రమాలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే ఈ ర్యాలీ, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గుత్తుల పట్టాభి రామయ్య, కొవ్వూరు వెంకట కృష్ణారెడ్డి, కోట వెంకటేశ్వరరావు, మద్దింశెట్టి శ్రీనివాసరావు, మంచిగడ్డ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరెడ్డి, మణికంఠ, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సచివాలయ కార్యదర్శులు సురేష్, రామకృష్ణ, కిరణ్ కుమార్, పద్మలతో పాటు పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రమదానంతో పరిసరాలు పరిశుభ్రత

### ప్లాస్టిక్ నిర్మూలన మన లక్ష్యం కావాలి.

### ఏక్ దిన్ -ఏక్ గంట- ఏక్ సాత్ కార్యక్రమంలో బంధనపూడి సర్పంచ్.

ప్రజాభూమి, కాజులూరు.



సామూహిక శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంతో ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవచ్చని బంధనపూడి గ్రామ సర్పంచ్ తిరుమలవేణి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు బంధనపూడి గ్రామ పురవీధుల్లోఏక్ దిన్- ఏక్ గంట- ఏక్ సాత్ పేరుతో సామూహిక శ్రమదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. అక్టోబర్ 2 జాతిపిత గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం స్వచ్ఛత ఉత్సవములు నిర్వహణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బంధనపూడిలో సామూహిక శ్రమదానం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి తిరుమల వేణి మాట్లాడుతూ పరిశుభ్రత తోనే మంచి ఆరోగ్యం, మంచి సమాజం అనే నినాదంతో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, వ్యాపార సంస్థలు,వివిధ సంఘాల మహిళలు, విద్యాసంస్థలు అందరు భాగస్వాములై ఒక గంట పాటు శ్రమదానం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణాలు, గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. చెత్త లేని సమాజం నిర్మించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శీల డ్రైన్ గట్టుపై మట్టిని తవ్వి తరలించుకు పోతున్నారు

### కాజులూరులో చెలరేగిపోతున్న మట్టిమాఫియా.

### బలహీన పడుతున్న డ్రైన్ గట్లు వరదలొస్తే రైతుల పరిస్థితి ఏంటి.

### చోద్యం చూస్తున్న రెవిన్యూ, డ్రైనేజీ అధికారులు.

ప్రజాభూమి ,కాజులూరు



నిన్న మొన్నటి వరకు పంట పొలాల్లో మట్టిని తవ్వి సొమ్ములు చేసుకున్న మట్టి మాఫియా కన్ను ప్రస్తుతం డ్రైనేజీ కాలువగట్లపై పడింది. దీంతో ఏకంగా డ్రైనేజీ కాల్వకట్లపై మట్టిని తవ్వి బహిరంగంగా ఇటుకల బట్టీలకు తరలిస్తున్నా సంబంధిత రెవెన్యూ ,డ్రైనేజీ శాఖ అధికారులు చోద్యం చూడటం కాజులూరు మండలంలో చర్చనీయాసంగా మారింది. మట్టి మాఫియా అక్రమార్కులపై స్థానికులు పిర్యాదులు చేస్తున్నా, నేతల వత్తిళ్ళతో



మౌనం వహిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల గ్రామాల్లో మట్టి మాఫియా పేట్రేగిపోతుంది. దీంతో వీరికి నేతల సపోర్టుతోపాటు అధికారులు సైతం చూసి చూడనట్లు ఉండడంతో వీరి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది .నిన్న మొన్నటి వరకూ మెరకభిమ్మలు. పంటపొలాలమధ్య స్థలాల్లో మట్టిని అనధికారికంగా తరలించుకుపోతూ ప్రైవేటు



లేఅవుట్లు, ఇటుకల బట్టీలకు అమ్మి సొమ్ముచేసుకుంటున్న అక్రమార్కులు తాజాగా మరో అడుగు ముందుకేసి కాలువ గట్లను సైతం తవ్వి తరలించుకుపోతున్నారు. దీంతో కాజులూరు, చేదువాడ గ్రామాల సరిహద్దులో ఉన్న శీల డ్రెయిన్ గట్టుపై మట్టి మాఫియా కన్ను పడింది. అయితే నల్లమట్టి ఇటుకల బట్టీలలో ఇటుకల తయ్యారీకి ఎంతో ఉపయోగకరం ఉండడంతో కొందరి అక్రమార్కుల ఈవిలువైన నల్లమట్టిగల డ్రైన్ పై పడింది. దీంతో కాలువ శివారు రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే నెపంతో నల్లమట్టి గల బ్రెయిన్ గట్టుని రెండు అడుగుల లోతువరకూ జేసీబితో తవ్వి ట్రాక్టర్లతో తరలించుకు పోతున్నారు. శీల డ్రైన్ గొల్లపాలెం-కుయ్యేరు ప్రధాన రహావారిని అనుకుని ఉంది. మండల కేంద్రమైన కాజులూరుకు వెళ్ళు అధికారులందరూ ఈ గట్టును ఆనుకునే నిత్యం ప్రయాణాలు సాగిస్తున్నారు. వారి కళ్ళ ముందే అక్రమార్కులు అనధికారికంగా మట్టిని తవ్వి తరలించుకుపోతున్నా సంబంధిత అధికారులే చూసి ఉన్నట్లు వ్యవహరించడం గమనర్హం. అనధికారికంగా మట్టి తవ్వకాలపై స్థానికులు పిర్యాదులు చేస్తున్నా నాయకుల వత్తిళ్ళతో అధికారులు మౌనం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. డ్రెయిన్ గట్టును తవ్వి వేయటం వలన బారీ వర్షాలు, వరదల సమయంలో ముంపునీరు పొలాలకు చేరి పంటముంపు బారిన పడుతుందని పలువురు రైతులు సైతం వాపోతున్నారు. కాగా కాలువగట్టు తవ్వకాలపై సంభందిత కాజులూరు వీఆర్వో మాగాపు ఆదినారాయణను వివరణ కోరగా శీల డ్రైయన్ గట్టుపై మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అనధికారికంగా ఇక్కడ జరుగుతున్న మట్టి తవ్వకాలపై స్థానికుల పిర్యాదులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానని వారి నుండి వచ్చే ఆదేశాలు మేరకు మట్టిని తరలించకపోయే నిర్వాహకులపై చర్యలు తీసుకోనున్నట్లు విఆర్ఓ పేర్కొన్నారు.

## సామూహిక శ్రమదానంతో పరిసరాలు పరిశుభ్రం

### కాజులూరు ఎంపీడీవో రాంబాబు.

ప్రజాభూమి ,కాజులూరు



సామూహిక పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం ద్వారా పరిసరాల పరిశుభ్రత తో పాటు పచ్చదనాన్ని ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు అన్నారు. ఈ మేరకు గురువారందీన దయాళ్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఏక్ దిన్- ఏక్ గంట- ఏక్ సాత్ అనే ఉద్దేశ్యంతో దేశం మొత్తం నిర్వహిస్తున్న శ్రమదాన కార్యక్రమంలో కాజులూరు భాగంగా ఉదయం 8.00 నుండి 9 గంటల వరకు అలాగే కాజులూరు మండలం పరిధిలో అన్ని గ్రామపంచాయతీ ల యందు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో పేర్కొన్నారు.. కాజులూరు మండల కేంద్రంలో ఈ శ్రమదాన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మాతా భారతి మురళి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ శ్రమదాన ముఖ్య ఉద్దేశ్యములు ప్రజలకు వివరిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షించాలని, రోడ్లపై ఉన్న వ్యర్థాలను తొలగించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మాత భారతి, మండల స్థాయి అధికారులు స్వరూప ,టి. రాము బి. వెంకటలక్ష్మి ,భవాని శంకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.. అనంతరం గ్రామంలో ర్యాలి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

## ఆసన్ బాధలో ఘనంగా దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతి

ప్రజాభూమి ,రామచంద్రపురం



అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త,సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు,నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన అభినందన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా డా బి.ఆర్.అంబెద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రూరల్ గ్రామాలు హసన్ బాద,ద్రాక్షారామ, అన్నాయిపేట,వెల్ల తదితర గ్రామాలలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు,రామచంద్రపురం ఆరెస్సెస్ ఖండ సహ కార్యవాహ బి వి బి ఎల్ నారాయణ బిజెపి మండల రూరల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ శాఖ హెచ్చరికలతో తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ అధికారులను ప్రజలను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. కీర్తి చేకూరి గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ లోతట్టు భూభాగాలు, నదీ తీర ప్రాంతాల్లో నీరు నిలిచే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున క్షేత్ర స్థాయి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ వివరాలు కలెక్టరేట్,రాజమహేంద్రవరం ..ఫోన్ నెంబర్లు 9493206371, 9908454580టోల్ ఫ్రీ నెంబర్: 1800-425-8585 (24 గంటలు అందుబాటులో)విధుల్లో ఉన్న సిబ్బంది ప్రజల ఫిర్యాదులు నమోదు చేసి సంబంధిత విభాగాలకు తెలియజేయాలన్నారు. కె. రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ డ్యూటీ సమయం ఉదయం 6 మధ్యాహ్నం 2.00 ఫోన్: 94400 12345 పి. విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ డ్యూటీ సమయం మధ్యాహ్నం 2.00 రాత్రి 10. ఫోన్ 94400 67890 ఎం. సుబ్బారావు జూనియర్ అసిస్టెంట్ డ్యూటీ సమయం రాత్రి 10 గంటలకు ఉదయం 6.00 ఫోన్: 94401 24680 షిఫ్ట్ లలో ఉన్న సిబ్బంది అందచేసే నివేదికలను ఎస్. పద్మావతి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక ను కలెక్టర్ కు పంపించాలన్నారు. ప్రజలకి కలెక్టర్ సూచనలు తక్కువ భూభాగాలు, వాగులు, చెరువుల దగ్గర ప్రజలు వెళ్లరాదు. విద్యుత్ స్తంభాలు, తెగిన వైర్లు, ముంపు నీటిలో నడవడం పూర్తిగా మాను కోవాలి.అధికారులు రక్షణ, వైద్య, రవాణా, మున్సిపల్, పంచాయతీ శాఖలతో సమన్వయంగా పని చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించాలి.

## ఘనంగా సత్తిబాబు జన్మదిన వేడుకలు

### కూటమి నాయకుల ఆధ్వర్యంలో పలుచోట్ల వేడుకలు



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆలమూరు – తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఈదల సత్యనారాయణ ( సత్తిబాబు) జన్మదిన వేడుకలు ఆలమూరులో ఘనంగా జరిగాయి. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సత్తిబాబు జన్మదిన సందర్భంగా పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన చేత కేక్ కట్ చేయించారు. అలాగే ఆలమూరు అంగన్వాడి సెంటర్లో ఈదల సత్తిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు, పలువురు ఉద్యోగులు సత్తిబాబును కలిసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆలమూరు ఏఎంసీ చైర్ పర్సన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్ కేత రాంబాబు, నాయకులు సలాది నాగేశ్వరరావు, ఈదల నల్ల బాబు, రామానుజునుల శేషగిరిరావు, మానేపల్లి శ్రీనివాస్, కొమ్ము నారాయుడు, కొత్తపల్లి నగేష్, గుత్తుల నాగేశ్వరరావు, వెత్సా సుబ్బారావు తదితరులు సత్తిబాబుకు శుభాకాంక్షలు అందజేశారు.

## రైతులంతా సొసైటీ అభివృద్ధికి సహకరించాలి

### చైర్ పర్సన్ కొండమూరి సత్యనారాయణ



ప్రజాభూమి,కాజులూరు.

రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని జగన్నాథగిరి సొసైటీ చైర్ పర్సన్ కొండమూరి సత్యనారాయణ కోరారు. ఈ మేరకు గురువారం కాజులూరు మండలం జగన్నాధగిరిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సొసైటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కొండమూరి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలపై తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని కోరారు అలాగే సొసైటీ పరిధిలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటి సిఇవో కొండమూరి వెంకట నరేష్ ,పర్సన్స్‌నల్లా వసంత హరిణి, వీర భోయిన వెంకట్రావు , జగన్నాధగిరి టీ. మామిడాడ,ఎంపీటీసీ సభ్యులు కొప్పన లక్ష్మి ,గొల్లపల్లి సింహాద్రిరావు, రైతులు కాకర్లపూడి వెంకటసుబ్బారావు ,ఆర్ . వెంకట సూర్యనారాయణ, గుత్తుల గోవిందరాజు.పెంకే ఈశ్వరరావు,కోడి శ్రీనువాసుచొల్లంగి చిన్న అప్పారావునురుకుర్తి సత్యనారాయణ,కోట సత్యనారాయణ నరాల సూర్యనారాయణ , సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన దయాళ్ జయంతి



ప్రజాభూమి,రామచంద్రపురం

భారత్ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకుని రామచంద్రపురంలో బిజెపి శ్రేణులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దీన దయాళ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు, పట్టణ పూర్వ అధ్యక్షులు కేశవ రాఘవేంద్రరావు, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గానాల కళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, జిల్లా స్వచ్ఛ్ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయిడు, పట్టణ యువమోర్చా అధ్యక్షులు మణికంఠ కూటమి నాయకులు కంచుమర్తి బాబూరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత

ప్రజాభూమి ,రామచంద్రపురం.

స్వచ్ఛత హీ సేవా,సేవా పక్షోత్సవాలు లో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బందితో కలిసి గ్రామ వీధులు శుభ్రం చేసి చెత్తను తొలగించి స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్థులచే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా గుడ్డ సంచులు వాడడం అలవర్చుకోలాని, ప్లాస్టిక్ ను నిషేధించాలని,ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలను నాటి తద్వారా పర్యావరణాన్ని పరి రక్షించుకోవాలని సర్పంచ్ గ్రామస్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద్ రెడ్డి,వార్డు సభ్యులు గొల్ల పల్లపు పద్మరాజు,సచివాలయం, రెవిన్యూ, అంగన్వాడి సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.